# టైమ్స్ ఆఫ్ వార్త


తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ మంగళవారం, 15 - ఏప్రిల్ - 2025 సంపుటి : 16 సంచిక : 260 పేజీలు 10 వెల : 6/-


## పర్యావరణ విధ్వంసంలో
# తెలంగాణ సర్కార్ బిజీబిజీ

- ప్రకృతిని నాశనం చేసే పనిలో తెలంగాణ ప్రభుత్వం
- రాష్ట్ర సర్కార్‌పై ప్రధాని మోడీ తీవ్ర విమర్శలు
- వక్ఫ్ చట్టాన్ని తన స్వార్థం కోసం కాంగ్రెస్ మార్చిందని ఆగ్రహం
- వందలాది మంది ముస్లిం వితంతువుల లేఖలే వక్ఫ్ సంస్కరణలకు నాంది అని ప్రకటన



హిస్సార్ (హర్యానా): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రధా ని నరేంద్ర మోడీ విమర్శలు గుప్పించారు. ఇటీవల హైదరాబాద్‌లో చర్చనీయాంశమైన కంచ గచ్చిబౌలి భూముల అంశాన్ని ప రోక్షంగా ప్రస్తావిస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అడవుల్లోకి బుల్డోజర్ల ను పంపిస్తోందన్నారు. ప్రకృతి వినాశనానికి పాల్పడుతూ వన్యప్రాణులను వేటాడే పనిలో ఉందని దుయ్యబట్టారు. సోమవారంనాడు హర్యానాలోని హిస్సార్‌లో మహారాజా అగ్రసేన్ విమానాశ్ర యం నుంచి అయోధ్యకు తొలి విమాన సర్వీసును జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం సభికులను ఉద్దేశించి మోడీ ప్రసంగించారు. అటవీ సంపదను హరించే పనిలో కాంగ్రెస్ బిజీగా ఉ ం దని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కూడా విస్మరించదని రేవంత్ ప్రభుత్వంపై మండిపడ్డారు. హస్తినలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు వక్ఫ్ నిబంధనలను తమ స్వార్థానికి మార్చివేసిందని ఆయన ఆరోపించారు. ఆ పార్టీ షెడ్యూల్డ్ కులాలు (ఎస్‌సిలు), షెడ్యూల్డ్ తెగలు (ఎస్‌టిలు), ఇతర వెనుకబడిన తరగతులు (ఒబిసిలు) వారిని 'ద్వితీయ శ్రేణి పౌరులు'గా మార్చిందని మోడీ ఆరోపించారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగానికి విధ్వంసకురాలుగా కాంగ్రెస్ మారిందని ఆరోపించారు. కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాల కారణ ంగా ముస్లిం సమాజం ఇక్కట్లు ఎదుర్కొన్నదని కూడా ఆయన ఆరోపించారు, 'ఎన్నికల్లో వోట్లు రాబట్టడానికి వీలుగా కాంగ్రెస్ 2016 చివర్లో హడావిడిగా వక్ఫ్ చట్టానికి సవరణలు చేసింది. వారి ఈ చట్టాన్ని రాజ్యాంగానికి అతీతంగా చేశారు. అది బాబాసాహెబ్‌కు ఘోర అవమానం' అని మోడీ ఆక్షేపించారు. 'వోటు బ్యాంకు కోసం ఎవరు దురాశతోఉన్నారని వారిని అడగాలని అనుకుంటున్నాను. మీకు ముస్లింల పట్ల నిజంగా కొంత సానుభూతి ఉన్నట్లయితే కాంగ్రెస్ తమ అధ్యక్షునిగా ఒక ముస్లింను ఎందుకు నియమించలేదు. ముస్లిం అభ్యర్థులకు 50 శాతం టిక్కెట్లను ఎందుకు రిజర్వ్ చేయలేదు' అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాదాన్ని ఎదుర్కొన్నప్పుడల్లా పార్టీ పెద్దలు రాజ్యాంగాన్ని 'తొక్కివేసింది' అని కూడా మోడీ ఆరోపించారు. '1975 1977 ఎమర్జన్సీని ఆయన తన వాదనకు సమర్థనగా ఉటంకించారు. 'రాజ్యాంగం స్ఫూర్తి ఉమ్మడి శిక్షా స్మృతి (యుసిసి) కలిగి ఉండడం. దానిని నేను సెక్యులర్ శిక్షా స్మృతి (ఎస్‌సిసి) అని పేర్కొంటాను. కానీ కాంగ్రెస్ దానిని ఎన్నడూ అమలు చేయలేదు' అని ఆయన అన్నారు. ఉత్తరాఖండ్‌లో బిజెపి ప్రభుత్వం యుసిసిపి అమలు చేయడాన్ని మోడీ ప్రస్తావిస్తూ, 'ఈ దేశ దౌర్భాగ్యం చూడండి. రాజ్యాంగం ప్రతిని పట్టుకునే వారు ఈ కాంగ్రెస్ వారు దానిని వ్యతిరేకిస్తున్నారు' అని అన్నారు. ఎస్‌సిలు, ఎస్‌టిలు, ఒబిసిలకు రిజర్వేషన్ కల్పించాలన్న నిబంధన రాజ్యాంగంలో ఉందని, కానీ కాంగ్రెస్ వారి గురించి ఎన్నడూ శ్రద్ధ చూపలేదని ప్రధాని చెప్పారు. 'బాబాసాహెబ్ అంబేద్కర్ సమానత్వాన్ని తీసుకురావాలని వాంఛించారు. కానీ కాంగ్రెస్ దేశంలో వోటు బ్యాంక్ (రాజకీయాలు) వైరస్‌ను వ్యాప్తి చేసింది. ప్రతి నిరుపేద గౌరవంగా జీవించాలని, తలలు ఎత్తి, కలలు కంటూ వాటిని సాఫల్యం చేయాలని ఆయన కోరుకున్నారు. కానీ కాంగ్రెస్ ఎస్‌సిలు, ఎస్‌టిలు, ఒబిసిలను ద్వితీయ శ్రేణి పౌరులుగా మార్చివేసింది' అని మోడీ విమర్శించారు. ప్రధాన ప్రతిపక్షంపై తన విమర్శలకు మోడీ పదును పెడుతూ, కాంగ్రెస్ పవిత్ర రాజ్యాంగాన్ని 'అధికారం కోసం ఒక ఆయుధంగా' మార్చివేసిందని అన్నారు. కాంగ్రెస్ ఏళ్ల తరబడి పాలనలో పార్టీ నేతల ఈత కొలనులకు నీరు చేరిందని, కానీ కుళాయి నీళ్లు గ్రామాలకు చేరలేదని ఆయన విమర్శించారు.

మిగతా 10లో..

## అంబేద్కర్ అందరివాడు..



- బాబాసాహెబ్‌ను కొన్ని వర్గాలకే పరిమితం చేయడం బాధాకరం
- ఆధునిక భారతదేశానికి ఆద్యుడు అంబేద్కర్
- ఆ మహనీయుడి మార్గంలోనే కేసీఆర్ పోరు
- తూఫాన్ వేగంతో మళ్లీ అధికారంలోకి వస్తాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉద్ఘాటన

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ అందరివాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు పేర్కొన్నారు. దళితజాతిలో జన్మించాడనే కారణంతో ఆయనను కొందరు కొన్ని వర్గాలకే పరిమితం చేయడం బాధాకరమని అన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత గొప్ప రాజ్యాంగాన్ని రచించి, ఆధునిక భారత నిర్మాణానికి పునాది వేసిన ఆద్యు డు అంబేద్కర్ అని కొనియాడారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ భవన్‌లో అంబేద్కర్ జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కేటీఆర్ మాట్లాడుతూ.. భాష, ప్రాంతం, కుల, మతాలతో వైవిధ్యమున్న దేశంలో ఐక్యతకు కృషిచేసిన మహానుభావుడు అంబేద్కర్ అని అన్నారు. ఆయన దూరదృష్టితో భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుకు బాటలు వేశారని కీర్తించారు. ఇదే కోవలో చిన్నరాష్ట్రాల ఏర్పాటుతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మిన ఆయన, రాష్ట్రాలు ఏర్పాటయ్యే సందర్భంలో విడిపోతున్న రాష్ట్రాల గొంతు నొక్కవద్దని భావించారని తెలిపారు.

మిగతా 10లో..



## అంబేద్కర్‌ను కాంగ్రెస్ నచ్చదు, బీజేపీ మెచ్చదు

6లో..

బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

## సూపర్‌జెయింట్స్‌పై సూపర్‌కింగ్స్ గెలుపు

లక్నో : ఎం.ఎస్ ధోని (26నాటౌట్, 11 బంతుల్లో 4 ఫోర్లు, 1సిక్స్), శివం దూబె (43 నాటౌట్, 37 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సులు) ఛేదనలో కదం తొక్కారు. పరుగుల వేట కష్టమైన లక్నో పిచ్‌పై సూపర్‌జెయింట్స్ బౌలర్లపై సూపర్‌కింగ్స్ బ్యాటర్లు పైచేయి సాధించారు. 19.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి168 పరుగులు చేసిన సూపర్ కింగ్స్ మరో మూడు బంతులు ఉండగానే 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. తెలుగు తేజం షేక్ రషీద్ (27, 19 బంతుల్లో 6 ఫోర్లు), రచిన్ రవీంద్ర (37, 22 బంతుల్లో 5 ఫోర్లు) తొలి వికెట్‌కు 52 పరుగుల భాగస్వామ్యంతో శుభారంభం చేశారు. రాహుల్ త్రిపాఠి (9), రవీంద్ర జడేజా (7), విజయ శంకర్ (9) నిరాశపరచినా.. శివం దూబె, ఎం.ఎస్ ధోని మ్యాచ్‌ను ముగించారు. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్ (63, 49 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సులు) అర్ధ సెంచరీతో 20 ఓవర్లలో 7 వికెట్లకు 166 పరుగులు చేసింది.

## క్షేత్రస్థాయికి భూభారతి చట్టం

- ప్రతి సదస్సుకు కలెక్టర్లు హాజరుకావాలి
- ఇందిరమ్మ ఇండ్లకు మంత్రి ఆమోదం మస్ట్
- వేసవిలో తాగునీటి సమస్యలపై దృష్టిపెట్టండి
- కలెక్టర్లకు సీఎం ఆదేశం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రైతుల భూసమస్యలకు శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం తెచ్చిన భూభారతి చట్టాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలని కలెక్టర్లను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అమలులో భాగంగా ప్రతి మండలంలో సదస్సు నిర్వహించాలని, ఈ సదస్సులకు కలెక్టర్లు హాజరుకావాలని, రైతుల సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు. హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో (ఎంసీహెచ్‌ఆర్‌డీ) సోమవారం నిర్వహించిన సమావేశంలో భూభారతి, ఇందిరమ్మ ఇండ్లు, వేసవి తాగునీటి ప్రణాళికపై కలెక్టర్లతో ముఖ్యమంత్రి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి చట్టాన్ని కలెక్టర్లు సమగ్రంగా అధ్యయనం చేయాలని సూచించారు. పైలట్ ప్రాజెక్టు సదస్సులను నారాయణపేట జిల్లా మద్దూరు, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డి జిల్లా లింగంపేట, ములుగు జిల్లా వెంకటాపూర్ మండలాల్లో నిర్వహిస్తారని వెల్లడించారు. ఆయా సదస్సులకు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఇతర మంత్రులు హాజరవుతారని తెలిపారు. గ్రామస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీల ఆమోదం పొందిన జాబితాను మండల స్థాయి కమిటీలు పరిశీలించాలని, అనంతరం ఆ జాబితాను జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఆమోదించాకే ఖరారు చేయాలని స్పష్టంచేశారు. వేసవిలో ఎకడా తాగునీటి సమస్య తలెత్తకుండా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధచూపాలని సీఎం సూచించారు. నీటి పారుదల, తాగునీటి, విద్యుత్తు శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సమీక్ష సమావేశాల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ , పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, సీఎం సలహాదారు వేంనరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కేశవరావు, షబ్బీర్ అలీ, ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## దామాషా ప్రకారం రిజర్వేషన్లు

- 2026 జనాభా లెక్కల్లో ఎస్‌సిల శాతం ఎంత పెరిగితే ఆ మేరకు రిజర్వేషన్లు పెంచుతాం
- వర్గీకరణను అమలు చేస్తున్న తొలి రాష్ట్రం
- తెలంగాణ జీవో జారీ చేసిన ప్రభుత్వం జీవో ప్రతిని సిఎంకు అందజేసిన మంత్రుల బృందం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఎస్‌సి ఉపకులా ల దశాబ్దాల కల ఎట్టకేలకు నెరవేరింది. ఎస్‌సి వర్గీకరణకు సంబంధించి న్యాయశాఖ సోమవా రం జిఓ33 జారీ చేసింది. దీంతో రాష్ట్ర వ్యా ప్తం గా ఉన్న ఎస్‌సి ఉప కులాలకు వారి జనాభా క నుగుణంగా రిజర్వేషన్లు అధికారికంగా అమల్లో కి రానున్నాయి. అధికారులు ఆంగ్లము, తెలుగు, ఉర్దూ భాషల్లో గెజిట్ కూడా విడుదల చేశారు. ఎస్‌సిలలో ఉన్న మొత్తం 59 ఉ ప కులాలను మూ డు గ్రూపులుగా విభజించి కేటాయింపులు చేశా రు. సామాజికంగా, విద్యా పరంగా, ఆర్థికంగా పూర్తిగా వెనుకబడిన వారిలో 15 ఉప కులాలు ఉన్నాయని గుర్తించి గ్రూప్- ఏ కింద ఉన్న వారికి ఒక శాతం రిజర్వేషన్లు కేటాయించారు. అదేవిధంగా మధ్యస్థంగా లబ్ధి పొందిన 18 ఉప కులాలకు గ్రూప్-బి కింద ఉన్న వారికి 9శాతం, మెరుగ్గా లబ్ధిపొందిన 26 ఉ ప కులాలను గ్రూప్- సి కింద ఉన్న వారికి 5 శాతం రిజర్వేషన్లు వర్తించనున్నాయి. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్‌సి వర్గీకరణ జిఓను రాష్ట్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసింది. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో మంత్రివర్గ ఉప సంఘం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి జిఓ తొలి కాపీని అందజేసింది. ఈ సందర్భంగా సచివాలయంలో మంత్రులతో కలిసి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ విద్యా, ఉద్యోగ అవకాశాల్లో ఎస్‌సి వర్గీకరణ అమ లు చేస్తామన్నారు. ఎస్‌సి వర్గీకరణ అమలు చరిత్రాత్మకమైందన్నారు. రాజకీయ జీవితంలో ఎన్నో కీలక ఘట్టాలు చూశానని, ఎస్‌సి వర్గీకరణ కోసం అన్ని పార్టీల వారు మాట్లాడారు కాని ఏ పార్టీ కూడా ఆ దిశగా ప్రయత్నం చేయలేదని అన్నారు.

మిగతా 4లో..



## గ్రూప్-1 ఫలితాల్లో భారీ కుంభకోణం

బిఆర్ఎస్ ఎంఎల్ఏ పాడి కౌశిక్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

టిజిపిఎస్‌సి నిర్వహించిన గ్రూప్ 1 ఫలితాలు దేశంలోనే పెద్ద కుంభకోణ మని బిఆర్ఎస్ ఎంఎల్ఏ పాడి కౌశిక్‌రెడ్డి ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రిలిమ్స్‌లో ఓ హాల్ టిక్కెట్, మెయిన్స్‌లో మరో హాల్ టికెట్ ఇవ్వడం ఏంటని, ఇక్కడే కుంభకోణం మొదలైందన్నారు. బిఆర్ఎస్ హయాంలో పేపర్ లీకైతే పరీక్షలు రద్దు చేశామని, కాంగ్రెస్ హయాంలో లీకైతే ఎందుకు రద్దు చేయరు..? అని ప్రశ్నించారు. బండి సంజయ్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్నారని, ఈ అవకతవకలపై ఆయన సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అ సెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటి ంచిన జాబ్ కేలండర్‌కు అతీగతీ లేదని విమర్శించారు. తెలంగాణ పట్ల కెసిఆర్‌కు ఉన్న ప్రేమ ఢిల్లీ పార్టీలకు ఉండదని యువత గ్రహించాలని కోరారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సైతం ఈ అవకతవకలపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు.

654 మందికి ఒకేలా మార్కులు ఎలా వచ్చాయి? : 21 వేల 93 మంది పరీక్షలు రాస్తే, 21 వేల 103 మందికి ఫలితాలు ఎలా ఇచ్చారని పాడి కౌశిక్‌రెడ్డి అడిగారు. పది మంది అదనంగా ఎక్కడ్నుంచి వచ్చారో తెలంగాణ యువతకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కోఠి కళాశాలలోని 18,19వ సెంటర్లలో 1,490 మంది

మిగతా 5లో..

TIMES OF VARTHA (15-04-2025)mad_times of varha main (13-2).qxd 4/15/2025 6:20 AM Page 2



## నాగులవంచ పంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని

నాగులవంచ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాముయేసు,గ్రామ పంచాయతీ సిబ్బంది కంభంపద్మ,కందిమళ్ళ బుచ్చిబాబు, భహాటంఫణిరాజు, పడిశాలగోపి, తురక.వెంకటేశ్వర్లు,పడిశాల యశోద, ఓర్సుపుష్ప, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడి గొంతుక భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### ఆర్థిక,సామాజిక,రాజకీయ స్వేచ్ఛ హక్కుల కోసం పోరాడి సాధించిన మహోన్నతమైన వ్యక్తి

### ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు మహబూబాబాద్ పట్టణంలో ఘనంగా జరిగాయి ఉదయం కోర్టు సెంటర్లో ఉన్న బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూలు కులాలు, ఎస్సీ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, విశిష్ట అతిథిగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి భారత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రామచంద్రనాయక్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా మహోన్నతమైన భారత రాజ్యాంగాన్ని రచించి అందించిన గొప్ప వ్యక్తి మానవతావాది పేదవాడి గొంతుక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు, ఆయన ఆశయాల సాధనకు ప్రతి



ఒక్కరూ దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని సూచించారు. ఆయన రచనల ద్వారా భిన్నత్వంలో ఏకత్వం అనే నినాదంతో భారత దేశ చరిత్రలో పెను విప్లవాత్మక సంస్కరణలు చేపట్టిన అంబేద్కర్ అందరివారు అని అన్నారు,విశిష్ట అతిథి మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానం ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారు పనిచేస్తున్నారని ఎస్సీ వర్గీకరణ దామాషా ప్రకారం వారి వారికి రిజర్వేషన్లను కేటాయించడం జరిగిందని అన్నారు తద్వారా ఎవరికి అన్యాయం జరగకుండా ఉంటుందని తెలిపారు. గతంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం దేశ రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేశాయని తెలిపారు, బహుజనులు అందరూ సమిష్టిగా ఉండి విద్య ఉపాధి వ్యాపార రంగాలలో అభివృద్ధి చెందాలని ఆయన కోరారు, వివిధ కుల సంఘాల నాయకు మాట్లాడుతూ అంబేద్కర్ భవన నిర్మాణం కోసం నిధులు స్థలం కేటాయించాలని సూచించారు. అనంతరం కులాంతర వివాహాలు చేసుకున్న భాగ్యశ్రీ, రాజేశ్వరి, స్వాతి, జ్యోతి దంపతులకు 2 లక్షల 50 వేల చొప్పున ప్రోత్సాహక బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి, గద్దె రామనరసయ్య, మెరుగు రవీందర్ గౌడ్ బృందాలు బహుజన, అంబేద్కర్పై పాటలు పాడారు, బి.ఆర్ అంబేద్కర్ బర్త్ డే కేక్ కట్ చేసారు,ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, ఎస్ డబ్ల్యు ఓ శివ భాస్కర్, డీఎస్పీ తిరుపతిరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్, కామా సంజీవరావు, పిల్లి సుధాకర్, గుగులోతు కిషన్ నాయక్, పరికి పండ్ల అశోక్, గుగ్గిళ్ళ పిరయ్య, కొండ్ర ఎల్లయ్య, తప్పెట్ల వీరన్న, సామేలు, దుడ్డేల రామ్మూర్తి, ఇనుగుర్తి సుధాకర్, పొన్నాల యుగేందర్, రామకృష్ణ, మంద శశి, బొడ్డు పెళ్లి ఉపేందర్, మందుల రఘు, పడిశాల వెంకన్న, చిరంజీవి, పట్ల మధు, సోమారపు వీరస్వామి, ఆంగోతు చందూలాల్, బోడ లక్ష్మణ్ నాయక్, రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, బానోతు హుస్సేన్ నాయక్, నాసర్, భీమా నాయక్, చిత్తాల సోమన్న, విజయలక్ష్మి, మీసాల సురేష్, చిట్టి మల్ల మహేష్, సురేష్, డాక్టర్ వివేక్, సిహెచ్ రాధా, పులి శ్రీను, మందుల మహేందర్, మునిగంటి వెంకన్న, కుర్ర మహేష్, యశోద భాస్కర్, మదన్ గోపాల్ లోయ, జిల్లా అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆకలి అందరిదీ గ్రూప్ ఆర్థిక సహాయం



టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని

ఖమ్మంలో మామిళ్ళగూడెంలో వృద్ధ అనాధ దంపతులకు ఆకలి అందరిదీ గ్రూప్ తరపున సహాయం చేయడం జరిగింది. ఎంతోమందికి ఆర్థిక సహాయాన్ని ఈ గ్రూపు వారు అందించారు. కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతిని జరుపుకున్న ఉపాధి కూలీలు



టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి కూలీలు అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగాజరుపుకున్నారు .అంబేద్కర్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో భారతరత్న డాబి ఆర్ అంబేడ్కర్ 134వ జయంతి

### ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు గల్లా



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

బిజెపి ఆధ్వర్యంలో భారతరత్న డా:బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు. ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు గల్లా.సత్యనారాయణ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేశారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చింతకాని మండల భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొండా గోపి ఆధ్వర్యంలో చింతకాని మెయిన్ సెంటర్లో ఉన్నటువంటి అంబేద్కర్ కి పూలదండ వేసి పాలాభిషేకం చేయడం జరిగింది. గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ అంబేద్కర్ జీవిత విధానం ప్రతి విద్యార్థికి ఒక స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది. సమానత్వం, సమాజంలోని ప్రతి వ్యక్తికి గౌరవం, విద్య, మరియు హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిది.అంబేద్కర్ జయంతిని జ్ఞాపకంగా చేసుకుంటూ, మనమంతా సమానత్వాన్ని పాటించాలి, ఇతరుల హక్కులను గౌరవించాలి, మరియు భారతదేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు కోరిపల్లి శీను, అనగాని రామారావు , మాజీ మండల అధ్యక్షుడు ఆలస్యం వీరప్రసాద్ , మోర్చా మండల అధ్యక్షులు చిర్రా నాగరాజు, యువమోర్చ మండల అధ్యక్షులు సత్తెనపల్లి గోప

## అంబేద్కర్కి నివాళులు అర్పించిన రైల్వే కాలనీ గ్రామస్థులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



అంబేద్కర్ జయంతి సందర్భంగా నాగులవంచ అంబేద్కర్ సెంటర్లో ఉన్నటువంటి అంబేత్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన రైల్వే కాలనీ గ్రామ అంబేద్కర్ వాదులు కాంపెల్లి శేషగిరిరావు, గంధం జగజీవన్ రావు, గంట మణిరాజు, గుండ్ల రాంబాబు, అరుమళ్ళ రాజేష్ తదితరులు.

## అంబేద్కర్ ఆశయాలను అందిపుచ్చుకుని ముందుకు వెళ్ళాలి

- నేడు జరిగే అంబేద్కర్ విగ్రహా పాలాభిషేక శుద్ధి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- జిల్లా ప్రజలకు, కాంగ్రెస్ శ్రేణులకు డిసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ఆశయాలను అందిపుచ్చుకొని ముందుకు సాగాలని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. రాజ్యాంగ నిర్మాత భారత రత్నా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అధ్యక్షతన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, నుడా చైర్మన్ కేశ వేణుతో కలిసి పులాంగ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి దేశవ్యాప్తంగా ప్రజలందరూ రాజ్యాంగం ద్వారా ఫలాలు పొందుతున్న సందర్భంలో పార్లమెంటులో రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ను అవమానించింది బీజేపీ నాయకులే అన్నారు.%ఎ%కానీ వారే నిన్నటి రోజు అంబేద్కర్ విగ్రహాలను శుద్ధికరణ చేస్తూ వారి పాపాలను కడుక్కునే ప్రయత్నం చేశారన్నారు. బిజెపి నాయకులు పాపపు చేతులతో దేవుడి లాంటి అంబేద్కర్ విగ్రహాన్ని తాకినందుకు రేపు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి మళ్ళీ శుద్ధి చేయాల్సిన అవసరం వుందన్నారు. కావున అన్ని వర్గాల ప్రజలు రేపు 10 గంటలకు పులాంగ్ వద్దకు రావాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాలు సమాన హక్కులతో ముందుకు వెళ్తున్నాయి అంటే అది రాజ్యాంగం వల్లనే అని, కాంగ్రెస్ పార్టీ ఏ రోజు అంబేద్కర్ ను అవమానించలేదని, అంబేద్కర్ కొందరి వాడు కాదు అందరి వాడని, రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాలకు హక్కులు కల్పించడంతో పాటు తెలంగాణ రావడానికి ముఖ్య కారణంగా రాజ్యాంగం ఉందని ఆయన అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రారంభించిన జై బాపు జై భీం జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రజలందరూ విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అనేది అందరికీ స్వేచ్ఛ, స్వాతంత్యం హక్కు ఇచ్చిందని, అందుకే రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జన్మదినం మనకు ప్రత్యేకమని, అంబేద్కర్ జయంతి కన్నా ముందు రోజు




అధికారికంగా ప్రభుత్వం అంబేద్కర్ విగ్రహాలను శుద్ధి చేస్తారని, కానీ కేవలం పేపర్ లో రావడానికి బీజేపీ నాయకులు శుద్ధి అనే కార్యక్రమం చేశారని, తద్వారా వీరి పాపాల పోతాయి అనుకున్నారు కానీ పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ ను అవమానించింది బీజేపీ నాయకులే అని దుయ్యబట్టారు. రాజ్యాంగ పరిరక్షణ మన బాధ్యతగా అందరూ ముందుకు వెళ్లాలని, జై బాపు జై భీం జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం ఈ నెల 20వ తేదీ నుంచి సరికొత్త రూపంలో ముందుకు వెళ్తుందని, అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత కాంగ్రెస్ నాయకులపై ఉంది అని అన్నారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నూడా చైర్మన్ కేశ వేణు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను, పేరును రూపుమాపాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని తిప్పి కొట్టాలనీ, రేపు అన్ని విభాగాల అధ్యక్షులు తమ వంతుగా 5 గురుని తీసుకువచ్చి అంబేద్కర్ విగ్రహానికి భారీగా పాలాభిషేకం చేయాలని, మరొక్క సారి నగర ప్రజలకు అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంత రెడ్డి రాజా రెడ్డి, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగం, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు నరేందర్ గౌడ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు సంతోష్, రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావేద్ అక్రమ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, పిసిసి మాజీ కార్యదర్శి రామ్ భూపాల్, నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి, నగర ఎస్సీ సెల్ అధ్యక్షుడు వినయ్, మహిళా కాంగ్రెస్ నాయకులు పోల ఉష, తంబకు చంద్రకళ, గాజుల సుజాత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈసా, యూత్ కాంగ్రెస్ నాయకులు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్,గంజాయి, ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ యంత్రణకు దీర్ఘకాలిక చర్యలు చేపట్టాలి

### – ఆనగంటి వెంకటేష్, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి

టైమ్స్ ఆఫ్ వార్త సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా టాక్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్ పై అదేవిధంగా ప్రభుత్వాలు యువతకు ఉపాధి అవకాశాలు నిరుద్యోగాన్ని రూపుమాపాలని ఏడు రోజులపాటు సాగుతున్న డివైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్ర సోమవారం మండలంలోని పుట్టపాక గ్రామంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రారంభకులుగా డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ పాల్గొని మాట్లాడుతూ అధికారంలో ఉన్న ప్రభుత్వాలు డ్రగ్స్ గంజాయిని నివారించడంలో, ఆన్లైన్ బెట్టింగులను రద్దు చేయడంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో చిన్న చూపు చూస్తున్నారు అని అప్పుడప్పుడు నివారణ చర్యలు తప్ప దీర్ఘకాలిక చర్యలు చేపట్టడంలో విఫలమయ్యారని వారు అన్నారు. అనేక మంది యువత ఉపాధి అవకాశాలు లేక ఉద్యోగాలు లేక గ్రామాలలో ఆన్లైన్ బెట్టింగులకు డ్రగ్స్ గంజాయికి అలవాటు పడి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకొని కుటుంబాలకు భారంగా మారుతున్నారని ప్రభుత్వాలు చేయవలసిన పనిని డివైఎఫ్ఐ చేస్తుందని వారు అన్నారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా మారుమూల గ్రామాలకు కూడా గంజాయి డ్రగ్స్ పాకిందని దీనిపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టి దీర్ఘకాలిక నివారణ చర్యలు చేపట్టి డ్రగ్స్ గంజాయిని నిర్మూలన కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి ఐతగోని విజయ్ మాట్లాడుతూ డక్స్ గంజాయి నిర్మూలనకు ప్రభుత్వాలు నిరంతర అవగాహన సదస్సులు దీర్ఘకాలిక కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. వీరితోపాటు జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా గతంలోనే దర్సు గంజాయి నిరుద్యోగంపై డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించగా అనేక మంది నిరుద్యోగులు గ్రామాలలో ఉపాధి అవకాశాలు లేక ఉంటున్నారని వారికి ప్రభుత్వాలు ఉపాధి అవకాశాలు



కల్పించకపోవడంతో చెడు అలవాటులకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వారు అన్నారు. జిల్లావ్యాప్తంగా ఏడు రోజుల పాటు సాగుతున్న యువ చైతన్య సైకిల్ యాత్రకు మద్దతు తెలుపాలని వారు పిలుపునిచ్చారు. వీరితోపాటు డివైఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు దొంతగాని అమరేందర్,డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా కమిటీ సభ్యులు రత్నం శ్రీకాంత్, దుబ్బాక జగన్, బోదాస్ నరేష్, నత్తి నరేష్, గాజుల మహేష్, జోకు మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

### కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి

టైమ్స్ ఆఫ్ వార్త – సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ జయంతి వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి హాజరై విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగ స్వామి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నేటి యువ తరం పోరాడాలని అన్నారు భారత అత్యున్నతమైన చట్టసభలలో జనాభా ప్రాతిపదిక దామాషా పద్ధతిలో రిజర్వేషన్ అమలు చేయాలనికేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు,అంబేద్కర్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
15-04-2025


# రాజ్యాంగం స్ఫూర్తితో అభివృద్ధి దిశగా పయనం

## అంబేడ్కర్ జయంతి వేడుకల్లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం స్ఫూర్తితో భారతదేశం అన్ని రంగాలలో అభ్యున్నతి సాధిస్తోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. అన్ని వర్గాల వారికి రాజ్యాంగబద్ధంగా హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని ఫులాంగ్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, వివిధ శాఖల అధికారులు, ఆయా సంఘాల నాయకులు రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అన్ని మతాల వారు సమానంగా అభివృద్ధి చెందాలని, బాబాసాహెబ్ అంబేద్కర్ కన్న కలలను సాకారం చేయడానికి ప్రతి ఒక్కరూ



కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఉద్బోధించారు. ఈ దిశగా రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు సమానత్వం, సౌభ్రాతృత్వం కల్పించారని గుర్తు చేశారు. రాజ్యాంగం ఆధారంగానే నేడు శాసన, న్యాయ, కార్యనిర్వాహక వ్యవస్థలు పని చేస్తున్నాయని, అందరికీ సమాన హక్కులు, ఫలాలు అందుతున్నాయన్నారు. సమానత్వం, సామాజిక న్యాయంతో పాటు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం, ఆయన విలువల ఆధారంగానే జిల్లా యంత్రాంగం ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. పుర ప్రముఖులతో కలిసి అంబేద్కర్ జయంతి ఉత్సవాలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుతూ ఆ మహనీయుని ఆశయాల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ అధికారిణి నిర్మల, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ రమేష్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల సంఘాలు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం..




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నూతనంగా ఎన్నుకోబడిన నిజామాబాద్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది.నిజామాబాద్ అధ్యక్ష కార్యదర్శులుగా ఎం. సాయ రెడ్డి, మాణిక్ రాజు లను హడ క్ కమిటీ సభ్యులు ఆకుల రమేష్, నరసింహా రెడ్డి, బాస రాజేశ్వర్ ల ఆధ్వర్యంలో ఎన్నికల అధికారి జె. వెంకటేశ్వర్ ప్రమాణ స్వీకారం చేయించారు. వీరితో పాటుగా మహిళా ప్రతినిధి జె. రమాదేవి, కోశాది కారిగా నారాయణ దాస్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్, జి. పి సుదర్శన్, అదనపు పి.పి. బంటు వసంత్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు ఇతర నూతన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఎన్నికలు ఆలస్యంగా జరిగినందున నలుగురితో ప్రమాణ స్వీకారం చేయించారు. మిగితా వారితో త్వరలో ప్రమాణ స్వీకారం చేయించనున్నట్లు అధ్యక్షులు సాయ రెడ్డి తెలిపారు.

## జగ్గమ్మ సెంటర్ నందు అంబేద్కర్ జయంతి



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

భారత రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా నాగులవంచలోని జగ్గమ్మ సెంటర్ నందు ఉన్న అంబేద్కర్ కాంస్య విగ్రహం కి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినదిజరిగినది .ఈ కార్యక్రమంలో కొల్లి బాబు, వంకాయలపాటిసత్యనారాయణ,కాంపెల్లి శేషయ్య ,మర్రి శ్రీను, గంధం జగ్జీవన్ రావు ,గంధం నాగార్జున రావు, ముప్పిడి వెంకన్న, అన్న పొంగు రవి, గంట మని రాజు ,చెరుకు పల్లి కొండలరావు ,సెట్టు పొంగునరేష్ పాల్గొన్నారు.

## గాంధీనగర్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

గాంధీనగర్ గ్రామంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు.అంబేద్కర్ గారి 135 వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూల దండలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఓర్సు వీరభద్రం, గాంధీనగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగూరి రమేష్, నాగేంద్రబాబు,రిటైర్డ్ ఆర్మీ వీరస్వామి, రాజు కోట వెంకటరత్నం, పెనుగొండ వెంకన్న,శంకర్ కూరపాటి రాము,మహిళా అధ్యక్షురాలు సంధ్య, ఎస్ కె మదర్ మస్తాన్,అజహరి,కుప్పదుపు బ్రహ్మం,కే వీరలక్ష్మినారాయణ,గ్రామంలోని ఉపాధి ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు రాజ్యాంగ నిర్మాత జయంతి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



భారత రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ మరియు వైద్య సిబ్బందిఅంబేద్కర్ ఫోటోకి మాలవేసి నివాళులు అర్పించినారు.

## అంబేద్కర్ జయంతికి ఘన నివాళి అర్పించిన పంచాయితీ అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



జగనాధ పురం పంచాయతీ కార్యాలయం నందు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పుట్టినరోజు సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1891 సంవత్సరం మధ్య ప్రదేశ్ లోని మారుమూల గ్రామంలో జన్మించినారు. చిన్న తనం నుండి ఎన్నో అవమానాలుకు గురి అయినారు అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాడి బడుగు బలహీన వర్గాలలో వెలుగులు నింపిన మహనీయుడు ఆదర్శమూర్తి అని తెలిపారు. కార్యక్రమంలో జగన్నాధపురం పంచాయతీ కార్యదర్శి చామర్తి కృష్ణమాచారి, ఆశ వర్కర్ బందెల అరుణ, అంగన్వాడీ టీచర్ కాశీమల వెంకమ్మ, వేల్పులఅనిల్ కుమార్,మాజీ ఉప సర్పంచ్ కోలేటి రామచంద్రయ్య, బందారుపల్లి హరీష్, అలవాల వెంకటేశ్వర్లు, ఎస్ కే భాష, పాల్గొన్నారు.

# అంబేడ్కర్ దళితులపై అంటరానితనాన్ని, కుల నిర్మూలన కోసం కృషి





## ఆర్మూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే పైడి రాజేష్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ దళితుల పై అంటరానితనాన్ని, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చూశారని ఆర్మూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. భీంరావు రాంజీ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు బీ. ఆర్. శివ ప్రసాద్ అధ్వర్యంలో బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి, పూలంగ్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీంరావ్ రాంజీ అంబేద్కర్ దళితుల పై అంటరానితనాన్ని, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడన్నారు. స్వాతంత్ర భారతదేశ మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పని చేశారన్నారు. దేశంలో ప్రతి రాజకీయపార్టీ పై అంబేద్కర్ ప్రభావముందని,ఇది కేవలం దళిత వోట్లు దక్కించుకొనటానికే కాని సమాజాభ్యుదయం జరగటంలేదన్నారు.కేవలం భారతీయ జనతా పార్టీ మాత్రమే అంబేద్కర్ కలలుగన్న సమాజాభ్యుదయం జరుగుతుందన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంబేద్కర్ చిత్రపటాన్ని పార్లమెంట్ లో ఏర్పాటు చేశారన్నారు. అవకాశం వచ్చిన ప్రతిసారీ డాక్టర్ అంబేద్కర్ వారసత్వాన్ని భారతీయ జనతా పార్టీ గౌరవించిందన్నారు. 1990లో బిజెపి మద్దతుతో ఉన్న ప్రభుత్వం ద్వారా డాక్టర్ అంబేద్కర్ కు అత్యున్నత భారత్ రత్న పురస్కారాన్ని ప్రదానం చేసిందని ఆయన గుర్తు చేశారు. డాక్టర్ అంబేద్కర్ జీవితానికి సంబంధించిన ఐదు ప్రధాన ప్రదేశాల గుర్తించి, పంచతీర్థంగా అభివృద్ధి చేశారని తెలిపారు. అందులో నుంచి జన్మభూమి (మహూ,మధ్యప్రదేశ్) డాక్టర్ అంబేద్కర్ జన్మస్థలాన్ని ప్రముఖ స్మారకంగా అభివృద్ధి చేశారని, శిక్షాభూమి (లండన్) ఇది ఆయన ఉన్నత విద్యాభ్యాసం చేసిన ప్రదేశం,దీక్షాభూమి (నాగ్పూర్) ఆయన బౌద్ధ ధర్మాన్ని స్వీకరించిన ప్రదేశం, మహాపరినిర్వాణ భూమి (ఢిల్లీ) డాక్టర్ అంబేద్కర్ కన్నుమూసిన ప్రదేశం, చైత్యభూమి (ముంబై)- ఇది ఆయన అంతిమ విశ్రాంతి స్థలం, పవిత్ర స్మారకంగా మార్చారని,అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఆన్లైన్ పేమెంట్స్ కు ఉపయోగించే భీమ్ యాప్ ను అంబేద్కర్ పేరుమీద విడుదల చేయడం జరిగిందన్నారు. అంబేద్కర్ కలలు గన్న సమసమాజం కోసం కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పోతన్ కార్ లక్ష్మీ నారాయణ,న్యాలం రాజు,లింగంపల్లి లింగం,సందీప్,నారాయణ యాదవ్, స్వామి యాదవ్, ఇప్పాకాయల కిషోర్,గడ్డం రాజు,ఆనంద్ రావు,తారక్ వేణు, నాగరాజు, పాల్గొన్నారు.

## టిఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ






భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని టీఎన్జీవో జిల్లా కార్యాలయంలో బాబాసాహెబ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, స్మరించుకున్నా నంతరం నగరంలో గల పులాంగ్ చౌరస్తాలో గల బాబాసాహెబ్ భవ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, టీఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గైని గంగారం, రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎమ్. సతీష్, జిల్లా సహాధ్యక్షులు పెద్దోళ్ళ నాగరాజు, చిట్టి నారాయణరెడ్డి, జిల్లా కోశాధికారి దినేష్ బాబు, జిల్లా సంయుక్త కార్యదర్శులు జాఫర్ హుస్సేన్, పార్థసారథి, టీఎన్జీవో అర్బన్ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి, ఎస్సారెస్పీ యూనిట్ అధ్యక్షుడు ప్రవీణ్ రాజ్, సర్వే యూనిట్ జిల్లా కార్యదర్శి సతీష్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రకాష్, గురు చరణ్, స్వామి ముఖ్య సలహాదారులు వనమాల సుధాకర్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో మనువాదపు కుట్రలను తిప్పి కొట్టాలి

### ఐఎఫ్టీయూసీ జిల్లా కార్యదర్శి మల్యాల గోవర్ధన్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అంబేద్కర్ స్ఫూర్తితో మనువాదపు కుట్రలను తిప్పి కొట్టాలని ఐఎఫ్టీయూసీ జిల్లా కార్యదర్శి మల్యాల గోవర్ధన్ అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా నిజామాబాద్ నగరంలోని అభయహస్తం కాలనీలో ఐఎఫ్టీయూసీ జిల్లా కార్యదర్శి మల్యాల గోవర్ధన్ కాంగ్రెస్ నాయకులు కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నిర్వ హించారు. ఈ సందర్భంగా పంచశీల జెండాను,జై భీమ్ జెండాను నాయకులు ఆవి ష్కరించారు.ఈ సందర్భంగా మల్యాల గోవర్ధన్, ధ్యారంగుల కృష్ణ మాట్లాడుతూ దేశ స్వాతంత్రానంతరం భారతదేశాన్ని నవ సమ సమాజ స్థాపన దిశగా రాజ్యాంగాన్ని రూపకల్పన చేసి ప్రజలకు అందించారన్నారు. అత్యంత పవిత్రమైన భారత రాజ్యాంగాన్ని అమలు చేయ డంలో కేంద్రంలో ఉన్న పాలకులు తుంగలో తొక్కుతున్నారని అన్నారు.రాజ్యాంగాన్ని కాపాడు కోవడమే నేడు ఆయనకు అర్పించే నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో రాహుల్, నిర్మల భాయి, సంతోష్, ఆకాష్, రహమత్, కల్పన, లావణ్య, అభయా హస్తం కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## రైతులకు విద్యుత్ శాఖ వినతి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

గాలి మరియు వర్షం కారణంగా కరెంటు వైర్లు మరియు కరెంటు స్తంభాలు పడిపోయి ఉన్న మరియు వైర్లు తెగిపడినట్లుగా గుర్తించిన వెంటనే విద్యుత్ సిబ్బందికి సమాచారం తెలియజేయగలరు .మీ యొక్క పశువులు, అటువైపు వెళ్ళకుండా జాగ్రత్తలు తీసుకోగలరు. రైతులు కూడా తమ పొలాల మీదగా వెళుతున్న విద్యుత్ తీగలు సరిగా ఉన్నాయా లేదా గమనించి పొలాలలోకి వెళ్లగలరు అని చింతకాని,నాగులవంచ ఏఈలు చావా శ్రీధర్,ఉమామహేశ్వరి కోరినారు .

TIMES OF VARTHA (15-04-2025)mad_times of varha main (13-2).qxd 4/15/2025 6:21 AM Page 4

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## రాజ్యాంగ పరి రక్షణ కోసం పోరాడటమే అంబేద్కర్‌కు ఇచ్చే నిజమైన నివాళి

### సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




రాజ్యాంగ పరి రక్షణ కోసం పోరాడటమే అంబేద్కర్ కు ఇచ్చే నిజమైన నివాళి అని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ కార్మికులు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్మికులు పూలు వేసి నివాళులు అర్పించారు కార్మికులు అంబేద్కర్ చిత్రపటాలు పట్టుకొని నినాదాలతో హోరెత్తించారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని మనువాదాన్ని మట్టి కలపాలని బిజెపి విధానాలను వ్యతిరేకించాలని నినాదాలు చేశారు. ప్రపంచం లోని 60 దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి భారత రాజ్యాంగాన్ని డాక్టర్ అంబేద్కర్ నేతృత్వం లోని కమిటీ రచన చేసిందన్నారు. రాజ్యాంగ మౌలిక లక్ష్యాలకు తూట్లు పొడుస్తూ కేంద్ర బిజెపి ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. రాజ్యాంగ మౌలిక లక్ష్యాలుగా ఉన్న ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, సమాఖ్య,పార్లమెంటరీ వ్యవస్థ రాజ్యాంగాన్ని పరిపుష్టం చేశాయని, వీటిని ద్వాసం చేసే పనిలో కేంద్ర ప్రభుత్వం ఉన్నదన్నారు. డాక్టర్ అంబేద్కర్ న్యాయ శాఖ మంత్రిగా, కార్మిక శాఖ మంత్రిగా నెహ్రూ ప్రభుత్వంలో పని చేసిన సందర్భంలో కార్మికులు, పీడిత అణగారిన ప్రజల పక్షాన పని చేసారన్నారు. మహిళల ఆస్తి హక్కు సమస్యపై తన పదవికి సైతం రాజీనామా చేశారని గుర్తు చేశారు. సామాజిక అణచివేతకు గురవుతున్న దళిత, గిరిజన, వెనుకబడిన, మైనార్టీ తదితర తరగతుల కోసం రాజీలేని పోరాటాలు చేశారన్నారు. రాజ్యాంగం స్థానంలో ఆర్ఎస్ఎస్ మార్గదర్శకత్వంలో కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం మనువాద శాస్త్రాన్ని తేవాలని తీవ్ర ప్రయత్నం చేస్తున్నారని, ఇదే మనువాద శాస్త్రాన్ని డాక్టర్ అంబేద్కర్ తగులబెట్టారని అన్నారు. మనువాద శాస్త్రం కుల వ్యవస్తని కొనసాగిస్తున్నదని, సామాజిక అణచివేతకు తోడ్పడే విధంగా ఉంటుందని అన్నారు. కులం అనే పునాదులపై ఒక జాతిని కానీ, నీతిని కానీ నిర్మంచలేరని, డాక్టర్ అంబేద్కర్ ఏనాడో చెప్పారని అన్నారు. డాక్టర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు, రాజ్యాంగ పరి రక్షణ కోసం మరిన్ని పోరాటాలు చేయాలని కేంద్ర, రాష్ట్ర పాలక వర్గాలు కార్మిక, ప్రజా వ్యతిరేఖ విధానాలు చాలా వేగంగా అమలు చేస్తూ సామాన్యపై పన్నుల భారం వేస్తూ, కార్పొరేట్లకు పెద్ద ఎత్తున రాయితీలు ఇస్తున్నారన్నారు. ప్రజల నుంచి ఎన్నికైన పాలకులు కార్పొరేట్ల వైపా..? పీడిత ప్రజల వైపా..? తేల్చాలని అన్నారు. అదేవిదంగా తాళ్ల రాంపూర్ లో జరుగుతున్న దారుణాలను చూసి అణగారిన వర్గాలన్నీ కలిసి ఊర్ల నుంచి వీడీసి లను తరిమేద్దామని,విసీడీలను సమూలంగా నిర్మూలించాలని, సిపి, కలెక్టర్ తాళ్ళరాంపూర్ ను వెంటనే సందర్శించి గౌడ కులస్తులతో మాట్లాడి భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కారం చేయకుంటే తాల్లారాంపూర్ గీత కార్మికులతో కలసి పోరాటాలను ఉధృతం చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కటారి రాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకొని అధికారికంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అణగారిన వర్గాల సంక్షేమం,మహిళల సాధికరిత కోసం బాబా సాహెబ్ చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకం అని కొనియాడారు.ప్రపంచంలోని మహనీయుల జాబితాలో అగ్రగణ్యుడుగా అంబేద్కర్ ఉన్నారన్నారు. అంబేద్కర్ ఆలోచనలకు, ఆశయాలకు అనుగుణంగా సమసమాజ స్థాపనకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ తహసిల్దార్ విఠల్, మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, ఏసీపీ శ్రీనివాస్,సిఐ వెంకటనారాయణ, నాయకులు గంగా శంకర్, గిర్దావర్ గంగారెడ్డి, పాషా, తూము శరత్ రెడ్డి, అంకు దాము, దళిత సంఘాల నాయకులు ఆనంపల్లి ఎల్లయ్య, విద్యాసాగర్, గంగారాం, మోచి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభించిన ఎస్ఎఫ్ఓ నర్సింగ్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్





జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే అగ్నిమాపక వారోత్సవాలను నిజామాబాద్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి. నర్సింగ్ రావు జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఈ ప్రత్యేక వారోత్సవాల విశిష్టతను వివరిస్తూ అగ్నిమాపక శాఖ నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా 1944లో బొంబాయి డాక్ యార్డ్ లో అగ్ని ప్రమాదం సంభవించినదని, మంటలను ఆర్పుతున్న క్రమంలో అగ్నిమాపక సిబ్బంది 66 మంది విధి నిర్వహణలో మరణించారన్నారు. అగ్నిమాపక వారోత్సవాలు వారికి ఆత్మకు శాంతి కలగాలని యావత్ భారత దేశంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా నిజామాబాద్ అగ్రిమాపక కేంద్రంలో కమాండరేషన్ పరేడ్ నిర్వహించి వారి ఆత్మకు శాంతి కలగాలని సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించి ప్రమాదంలో మరణించిన 66 మందికి నివాళులు అర్పించారు.

## ఘనంగా చిందుల పోచమ్మ ఆలయ వార్షికోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని శ్రీనివాస్ క్యాంప్ శివారు లోగల చిందుల పోచమ్మ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ మూడవ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పంట పొలాల్లో గల ఈ ఆలయం లో దేవత పంటలను రక్షిస్తుందని భక్తుల నమ్మకం.పంటలు సాగు ప్రారంభ సమయంలో,కోతల సమయంలో రైతులు అమ్మవారిని మొక్కుకొని పొలం పనులు చేపడతారని తెలిపారు.పూజ కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ప్రతి సంవత్సరం వార్షికోత్సవ నిర్వహిస్తున్నట్లు తెలి పారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఈరపురం పోశెట్టి,ప్రధాన కార్యదర్శి ఆలూర్ గంగాధర్, కోశాధికారి ఆశోల్ల వీరేశం కమిటిసభ్యులు,పట్టణ అభివృద్ధి కమిటీ సభ్యులు బీర్కూర్ శంకర్,సంగ్రామ్ పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో...



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ జాగృతి నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో నగరంలోని పులాంగ్ చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాగృతి నాయకులు అవంతి కుమార్ మాట్లాడుతూ.. బాబాసాహెబ్ అంబేద్కర్ గా ప్రసిద్ధి చెందిన బిఆర్ అంబేద్కర్ ఒక ఆర్థికవేత్త, రాజకీయవేత్త, సామాజిక సంస్కర్త, ఆ కాలంలో అంటరానివారిగా పరిగణించబడే దళిత సమాజం హక్కుల కోసం పోరాడారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ మహిళల హక్కులు, కార్మికుల హక్కుల కోసం కూడా వాదించారన్నారు. స్వతంత్ర భారతదేశపు తొలి న్యాయ, న్యాయ మంత్రిగా గుర్తింపు పొందిన అంబేద్కర్ భారత గణతంత్ర భావనను నిర్మించడంలో చేసిన కృషి అపారమైనదన్నారు. డాక్టర్ అంబేద్కర్ కుల వివక్షకు వ్యతిరేకంగా అవిశ్రాంతంగా పోరాడారని, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం ఆధారంగా సమాజాన్ని సృష్టించడానికి కృషి చేశారన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతిలో ఆయన ప్రయత్నాలు కీలక పాత్ర పోషించాయన్నారు. అంబేద్కర్ జయంతి కేవలం ఒక చారిత్రక వ్యక్తి జ్ఞాపకార్థం కాదని, ఆయన నిలబెట్టిన విలువలను, విద్య, సాధికారత, సామాజిక సామరస్యాన్ని నిలబెట్టడానికి ఇది ఒక జ్ఞాపకం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నాయకులు లక్ష్మీనారాయణ భరద్వాజ్, పులి జైపాల్, సాయికృష్ణ, మహిళా నాయకులు రేఖ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన టీజీవో సంఘం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. నగరంలోని పులాంగ్ చౌరస్తాలో గల భవ్య విగ్రహానికి టీజీవో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్, జిల్లా కార్యదర్శి సంగం అమృత్ కుమార్, కోశాధికారి దేవి సింగ్, వైస్ ప్రెసిడెంట్ రాములు, కార్యవర్గ సభ్యులు వినయ్ కుమార్, చందర్, నాగరాజు, శివరామకృష్ణ, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## దామాషా ప్రకారం రిజర్వేషన్లు

(మొదటి పేజీ తరువాయి)..

తమ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎస్సి వర్గీకరణ దిశగా ప్రయత్నించామని, అంబేద్కర్ జయంతిన సామాజిక స్ఫూర్తితో ఎస్సి వర్గీకరణను అమలు చేస్తున్నామన్నారు. 2026లో జరిగే జనాభా లెక్కల ప్రకారం ఎస్సిలు ఎంత పెరిగితే రిజర్వేషన్లు కూ డా అంత పెంచుతామని చెప్పారు. ఎస్సి వర్గీకర ణ అమలు కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందనడానికి మరో నిదర్శనమని అన్నా రు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత ఎస్సి వర్గీకరణ అమలు చేసే మొదటి రాష్ట్రం తెలంగాణ అన్నారు. దళితుల్లో సామాజిక ఆర్థిక, వ్యత్యాసాలు ఉండకూడదని మంత్రి ఉత్తమ్ అన్నారు. మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ దశాబ్దాల ఎస్సి వర్గీకరణ ఆకాంక్ష నెరవేరిన సందర్భంగా దళితులందరికీ శుభాకాంక్షలు తెలిపారు., వర్గీకరణ ఏ కులానికి వ్యతిరేకం కాదని, దళితుల్లో ఉన్న అంతర్గత వెనుకబాటుతనం, అసమానతలను తొలగించేందుకే ఉద్దేవించబడిందన్నారు. సమానత్వం, సామాజిక న్యా యం కోసమే జీవితాంతం పరితపించిన రాజ్యాం గ నిర్మాత, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి నాడు వర్గీకరణ ఆకాంక్ష సంపూర్ణంగా నెరవేరడం సంతోషకరమన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఇందూరు శాఖ ఆధ్వర్యంలో స్థానిక పులాంగ్ చౌరస్తాలో ఘనంగా అంబేద్కర్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందూరు విభాగ్ ప్రముఖ్ రెంజర్ల నరేష్ మాట్లాడుతూ.. కులం పేరుతో గుణాన్ని గణిస్తూ జ్ఞానాన్ని లెక్కచేయని సమాజం అజ్ఞానాంధకారంలోనే ఉంటుందన్నారు. మహర్షులు, పురాణ పురుషులు, మహనీయులు నిమ్న కులంలో పుట్టినా ఆరాధించే జనాలు, సాటి మనిషిని ఆ భావనతో ప్రేమించక పోవడం బాధాకరం ఉన్నారు. పసి వయసులోనే వివక్షతను ఎదుర్కొన్న అంబేద్కర్ అణచివేత, అసమానత, పీడనలపై విద్యతో పోరాట అస్త్రాన్ని సంధించి ఆధునిక కాలంలో సమరసతను సాధించడానికి మార్గం సుగమం చేసిన యుగ పురుషుడు అంబేద్కర్ అన్నారు. నేను, నా దేశంలో నా దేశమే ముందన్న గొప్ప దేశభక్తుడైన అంబేద్కర్ లో నాకు అర్థమైన అంబేద్కర్ అని అన్నారు. సామాజిక నిర్మాణం అర్థం కాకుంటే "సామాజిక న్యాయం" జరగదన్న సోషలిస్ట్ స్త్రీ విద్య తోనే జాతి మనుగడ సాధ్యమన్న ఫెమినిస్ట్, ఒక వ్యక్తి, ఒక ఓటు, ఒక విలువ అని ఓటర్ ను ఎడ్యుకేట్ చేయాలన్న పొలిటీషియన్ అన్నారు. ఆర్టికల్ 370ని వ్యతిరేకించిన నేషనలిస్ట్ సంపద దేశ ప్రజలకు న్యాయబద్ధంగా అందాలన్న ఎకానమిస్ట్, సాటి మనిషిని ఏ రూపంలోనూ వివక్ష చూపని సమాజాన్ని కాంక్షించిన హ్యూమనిస్ట్, సమతను పాటించిన బుద్దిస్ట్, అన్యాయం ఏ రూపంలో ఉన్న న్యాయాన్నే గెలిపించాలన్న లాయర్, హక్కులు, బాధ్యతలే సమసమాజ నిర్మాణానికి చుక్కాని వంటివని భావించిన కాన్స్టిట్యూషనలిస్ట్, చివరగా కులం పునాదులపై ఒక జాతిని కానీ, ఒక నీతిని కాని నిర్మించలేము%ఎ%అన్న అంబేద్కర్ కల సాకారం కోసం పని చేయడమే మనం ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందూరు విభాగ్ కన్వీనర్ కైరి శశిధర్, జిల్లా వ్యవస్థ ప్రముఖ సురేందర్ రెడ్డి, నగర అధ్యక్షుడు వెంకట కృష్ణ, నగర కార్యదర్శి బాలకృష్ణ, కంటేశ్వర్ జోనల్ ఇంచార్జ్ దుర్గా దాస్, అభినవ్, రంజిత్, సాత్విక్, ఇంద్రసేన, సునీల్, రాకేష్, నవీన్, రాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రాజ్యాంగంతోనే ప్రతి ఒక్కరూ హక్కులు, బాధ్యత గల, పదవులు






### అదనపు కలెక్టర్ అంకిత్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

అంబేద్కర్ రాసిన రాజ్యాంగం తోనే ప్రతి ఒక్కరూ హక్కులు, బాధ్యతలను, పదవులను చేపట్టగలుతున్నారని అదనపు కలెక్టర్ అంకిత్ అన్నారు. రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ అంకిత్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ..., డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే సమాజంలో ప్రతి ఒక్కరూ హక్కులు, బాధ్యతలను, పదవులను చేపట్టగలుతున్నారని అన్నారు. భారత రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షుడిగా వ్యవహరించిన డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ రాజ్యాంగంలో రూపొందించిన ఆర్టికల్స్ అన్ని వర్గాల వారికి హక్కులను కల్పిస్తున్నాయని, భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్ కావాలనుకునే విద్యార్థులకు కూడా ఆయన రాజ్యాంగమే స్ఫూర్తి అని అన్నారు. సమాన విద్య , సమానత్వ హక్కులు, ప్రాథమిక హక్కులన్నీ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపర్చినవే అని గుర్తు చేశారు. మన దేశంలోనే కాకుండా యావత్ ప్రపంచ వ్యాప్తంగా ఎటువైపు చూసినా డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ముద్ర స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. ఎలాంటి పక్షపాతం లేకుండా డ్రాఫ్టింగ్ కమిటీని రూపొందించడమే కాకుండా, ప్రాథమిక హక్కులు, సూత్రాలను రాజ్యాంగంలో ఏర్పాటు చేసి భారత రాజ్యాంగాన్ని 1950, జనవరి 26 నుంచి అమలులోకి తీసుకువచ్చారని అన్నారు. ఆ మహనీయుని ఆశయాల సాధన కోసం అంకిత భావంతో కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారిణి నిర్మల, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ రమేష్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల సంఘాలు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం, 15-04-2025


# సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సామాజిక సమరసత వేదిక-కామారెడ్డి మర్కల్ గ్రామ ప్రజల ఆధ్వర్యంలో డా బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక సమరసతా వేదిక గౌరవ అధ్యక్షులు తుమ్మ రామచంద్రం మాట్లాడుతూ.అంబేద్కర్ జీవితం త్యాగమయం, కర్మమయం, తపోమయం. ఆయన పలుకు, ఆయన వ్యవహరణ తీరు, ఆయన నాయకత్వ లక్షణం, ఆయన సంఘటనా దక్షత, అందరిని కలుపుకుంటూ ముందుకు పోవడంలో ఆయన చూపిన ప్రతిభ, ఆయన పాండిత్యం అన్నీ విలక్షణమైనవి. అట్టడుగు కుటుంబంలో జన్మించి, తనసంకల్ప బలంతో మహామనిషిగా ఎదిగిన వ్యక్తి అన్నారు.డా. బీ.ఆర్. అంబేద్కర్ భారత దేశ చరిత్రలో సామాజిక సమానత్వం కోసం పోరాడిన గొప్ప యోధుడిగా నిలిచారు. ఆయన జీవితమంతా అన్యాయ వ్యవస్థలపై తిరుగుబాటు చేస్తూ, అణగారిన వర్గాల హక్కుల కోసం కృషి చేశారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, అంబేద్కర్ అందరికీ సమాన హక్కులు కల్పించే విధంగా నిబంధనలు రూపొందించారు. కుల, మత, లింగ, జాతి ఆధారిత భేదాలను తొలగించేలా రాజ్యాంగాన్ని రూపొందించడం ఆయన దూరదృష్టిని ప్రతిబింబిస్తుందనీ అన్నారు. విద్యే విముక్తికి మార్గం" అని నినాదం చేసిన ఆయన, అణగారిన వర్గాల్లో విద్య ప్రాధాన్యతను పెంచేందుకు ఉద్యమించారు. విద్య ద్వారా సాధ్యమయ్యే స్వాభిమానం, చైతన్యం ద్వారా



సమానత్వం సాధించవచ్చని ఆయన నమ్మారు.అంబేద్కర్ వర్ణవ్యవస్థను తీవ్రంగా విమర్శించి, సమాజంలో అన్ని వర్గాలకు సమాన హక్కులు, అవకాశాలు ఉండాలన్న దృఢ సంకల్పంతో కృషి చేశారు.అయన కృషి భారత సమాజాన్ని మారుస్తూ, ప్రజలలో చైతన్యం నింపింది. డాక్టర్ అంబేద్కర్ ను మనం నేటికీ న్యాయం, సమానత్వం, మానవ హక్కుల ప్రతీకగా గుర్తించాలన్నారు. అనంతరం గ్రామ పారిశుధ్య కార్మికులకు ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో విభాగ్ సహ సంమ్యోజక్ సంగన్న బాల్ రాజ్ గౌడ్, జిల్లా అధ్యక్షులు అమృత రాజేందర్, ప్రధాన కార్యదర్శి మన్నె కృష్ణ, కార్యదర్శి జంగం ప్రశాంత్ మహిళా కన్వీనర్ అమృత రవళి, ప్రతిష్టిత వ్యక్తుల సంపర్క ప్రముఖ్ క్రిష్ణ మూర్తి, కళాశాల ప్రముఖ్ రాజేంద్ర ప్రసాద్, హేమలత, సుష్మ, బాలకృష్ణ, గ్రామ ప్రముకులు ఆశయ్య, బత్తుల నారాయణ ,సంగం, లింగగౌడ్, బాల్ రెడ్డి,లింగం, మహేష్,సంజీవులు, పాల్గొన్నారు

# ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో...



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ భీమ్రావు అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్ ఎస్ యు ఐ మాజీ జిల్లా అధ్యక్షుడు వరదబాటు వేణు రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార కో ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ కార్పొరేషన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహేర్ బిన్ హందాన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, నూడా కేశ వేణు తో కలిసి మొదట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పులాంగ్ లోనీ రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# నిజామాబాద్‌లో బి.ఆర్.అంబేద్కర్ 34వ జయంతి వేడుకలు

- నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య
- పోలీస్ శాఖ ఆద్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్




భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన అపార మేధాశక్తులతో సమాజంలోని రుగ్మతలను దూరం చేసేందుకు పాటుపడిన మహనీయుడని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య అన్నారు. నిజామాబాద్ కమీషనరేట్ కార్యాలయంలో నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ఫోటోకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ సామాన్య నిరుపేద కుటుంబంలో జన్మించినప్పటికి తన అపార మేధాశక్తులతో సమాజంలోని రుగ్మతలను దూరం చేసేందుకు పాటుపడిన మహనీయుడని, దళితుల అభ్యున్నతికి నిరంతరం కృషిచేసి సమాజంలోని అంటరానితనాన్ని, అసమానతలు రూపుమాపుటకు ఎంతో తొడ్పడిన ఘనత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కే దక్కుతుందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్. అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు మరువరానివని, ప్రపంచ దేశాలలోనే కీర్తించబడే అతి పెద్ద భారత రాజ్యాంగాన్ని రచించి ప్రజాస్వామ్య విలువలను పెంపొందించి, దళితులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి విస్తరంగా ప్రచారంచేసి వాటిని సద్వినియోగపరిచే విధంగా ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు. అంబేద్కర్ అందించిన ఫలాలలో నేడు అనగారిన వర్గాలు రిజర్వేషన్ సౌకర్యాలు పొందుతు సమాజంలోని ఇతర వర్గాలతో సమానంగా అభివృద్ధి చెందెందుకు, ఆస్కారం చేసేందుకు ఎంతో కృషిచేసిందని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆధారంగానే ప్రస్తుతం దేశంలోచట్టాలు సమర్ధవంతముగా అమలు అవుతున్నాయని, ప్రతిఒక్కరు బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలని కోరారు. అగ్ర వర్ణల దాడులకు గురైన బాదితులకు సత్వరన్యాయం అందించుటకు పోలీస్ శాఖ నిరంతరం చిత్త శుద్దితో కృషి చేస్తుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ ( స్పెషల్ బ్రాంచ్ ) శ్రీనివాస్ రావ్, నిజామాబాదు టౌన్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, ఆఫీస్ సూపరింటెండెంట్ లు శంకర్, బషీర్, వనజ రాణి, రిజర్వు ఇన్స్ పెక్టర్స్ శేఖర్ బాబు ( ఎం టి ఓ ), శ్రీనివాస్ (అడ్మిన్), తిరుపతి (వెల్ఫేర్), సతీష్ ( హొమ్ గార్డ్స్ ) ఐ.టి కోర్ సిబ్బంది, సి.సి.ఆర్.బి సిబ్బంది, పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది, సెంట్రల్ కాంప్లెంటు సెల్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, హొమ్ గార్డు సిబ్బంది పాల్గొన్నారు.

# ఖాజా పూర్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

సాలుర మండలం లోని ఖాజాపూర్ లో సోమవారం అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్ యుఐ నియోజక వర్గ అధ్యక్షులు అనిల్ కుమార్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. రాజకీయ, సామాజిక, ఆర్థిక, ఆధ్యాత్మిక రంగాలలో అపార జ్ఞాన శీలి ప్రజాస్వామ్య, సాంఘిక వ్యవస్థలకు అంబేద్కర్ దిక్సూచి గా కొనియాడారు. ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అనిల్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమం లో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ప్రవీణ్, విఠల్, సంబాజీ, నితిన్, భీమ్ రావు, సయ్యాజి, విద్య భూషన్,మారుతి తది తరులు పాల్గోన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న,డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని బాన్సువాడ మండల కేంద్రంలో డా బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళిఅర్పించిన బిజెపినాయకులు ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ అంటరానితనం, వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసి. అస్తిత్వ ఉద్యమాలకు దశదిశలను చూపిన స్ఫూర్తి ప్రదాత... భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న స్ఫూర్తిప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని బిజెపి నాయకులు అన్నారు .ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, బిజెపి జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు చిదుర సాయిలు ,శ్రీనివాస్ రెడ్డి, కొనాల గంగారెడ్డి, పాశం భాస్కర్




రెడ్డి ,చీకట్ల రాజు, చిరంజీవి, వెంకట్ ,శంకర్, గంగారం ,ఉమేష్, లక్ష్మణ్, భూమేష్, సంతోష్, తదితరులు, పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

రైతులు వరి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని బోధన్ మార్కెట్ కమిటీ ఇన్చార్జ్ చైర్మన్ చీల శంకర్ అన్నారు.సోమవారం సాలురా మండలం తగెల్లి గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని మహిళ సంఘాల ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ. .రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని తెలిపారు.రైతులు దళరులకు ధాన్యాన్ని విక్రయించి మోస పోవద్దన్నారు.ఈ కార్యక్రమంలో,నరేందర్ రెడ్డి,అల్లె జనార్ధన్,దేవ్ రావు,మానిక్ రావు, అంబాదాస్, విట్టల్,గుండారి లక్ష్మీబాయి,స్వప్న, సాయిలు,బాలరాజు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎడపల్లి మండల వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





రాజ్యాంగ రచయిత డా.బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఎడపల్లి మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు..ఈ మేరకు మండలంలోని ఆయా గ్రామాలలో అంబేద్కర్ విగ్రహానికి, చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఎడపల్లి మండల కేంద్రంతో పాటు సాటాపూర్ గేట్ వద్ద మండల దళిత బహుజన సంఘాల నాయకులు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం పలు వురు దళిత బహుజన సంఘాల నాయకులు మాట్లాడుతూ.అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చిన వ్యక్తి అని ఆయన చూపిన మార్గంలో నేటి యువతరం నడవాలని అలాగే ఆయన ఆశయాలను మనం నిలబెట్టాలని సూచించారు.భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతీ ఒక్కరూ పాటుపడాలని కోరారు.అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగాన్ని దేశంలో కొన్ని శక్తులు మార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయని ఒకవేళ రాజ్యాంగ మార్పు జరిగితే దళితులకంటే బీసీ సామాజిక వర్గానికే ఎక్కువ నష్టం జరుగుతుందని అన్నారు.కాబట్టి అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్పు చేసే వారికి ప్రతిఒక్కరు బుద్ధిచెప్పాలని కోరారు.అనంతరం ఆయా గ్రామాల్లో దళిత సంఘాల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్, బిల్లా రామ్మోహన్,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,దళిత సేవా సంఘం అధ్యక్షుడు సూర్య కాంత్,దళిత సంఘం నాయకులు,పలు పార్టీల నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేసిన పోచారం శ్రీనివాస్ రెడ్డి..




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణ కేంద్రంలోని తన నివాసంలో బాన్సువాడ నియోజక వర్గంలోని 75 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు రూ 20,38,500 /- ల చెక్కులను, బొర్లం క్యాంప్, బీడీ వర్కర్స్ కాలనీ లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ బిల్లు చెక్కులను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ,రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు.మండలాల వారిగా సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారుల వివరాలు బాన్సువాడ గ్రామీణ మండలం 17 మంది సీఎం ఆర్ ఎఫ్ లబ్ధిదారులకు రూ 4,14,000/.-బాన్సువాడ మున్సిపాలిటీ ఒక్క లబ్ధిదారునికి సీఎంఆర్ఎఫ్రూ14,000/-.బిర్కూర్ మండలం 06 మంది సీఎం ఆర్ ఎఫ్లబ్ధిదారులకురూ2,08,500/-నసురుల్లాబాద్మండలం 06మంది లబ్దిదారులకు రూ2,49,000/- .కోటగిరిమండలం15మందిలబ్ధిదారులకురూ4,16,000/-.పోతంగల్ మండలం 08మందిలబ్ధిదారులకు రూ 2,40,000/-.రుద్రూర్మండలం 02 మంది లబ్ధిదారులకు రూ 80,000/-. వర్ని మండలం 04 మంది లబ్ధిదారులకు రూ 86500/- .చందూర్ మండలం 05 మంది లబ్ధిదారులకు రూ 2,21,000/- .మోస్రా మండలం 11 మంది లబ్ధిదారులకు రూ 1,09,500/-.మొత్తం నియోజక వర్గంలో 75మంది సీఎంఆర్ఎఫ్లబ్ధిదారులకు రూ 20,38,500/- మంజూరైనట్లు అయిన వివరించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ బిల్లు చెక్కుల వివరాలు బాన్సువాడ పట్టణంలోని బీడీ వర్కర్స్ కాలనీ లబ్దిదారులకు రూ 26,13,785/-.బాన్సువాడగ్రామీణ మండలం బొర్లం క్యాంప్లబ్ధిదారులకు రూ47,20,000/.-మంజూరైనట్లు అయిన వివరించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆలోచనే భారత్ కు భవిష్యత్తు

**బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఆధునిక భారతదేశ భవిష్యత్తు నిర్మాణానికి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భావజాలంతో కూడిన ఆలోచన విధానమే మార్గమని బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పూలాంగ్ చౌరస్తాలోనీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధో సంపన్నులైన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే భారత ప్రజాస్వామ్యం పరిఢవిల్లడాకి కారణమని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన స్టేట్ సోషలిజం భూములు పరిశ్రమలు సహజ వనరులు ప్రభుత్వ ఆధీనంలో ఉన్నప్పుడే బహుజన శ్రామిక ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తారని, ఆ లక్ష్య సాధన దిశగా బహుజన శ్రామిక సమాజం ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. సిద్ది రాములు, బిఎల్ టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు థామస్ రాజ్ కుమార్, బిసి కులాల ఫెడరేషన్ జిల్లా నాయకులు జన్నేపల్లి సత్యనారాయణ, బిఎల్ టీయూ నాయకులు విశ్వనాథ్, కపిల్, సంజీవ్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
15-04-2025


# అంబేద్కర్‌ను కాంగ్రెస్ నచ్చదు, బీజేపీ మెచ్చదు

- కాంగ్రెస్, బీజేపీల అగ్ర నేతలు ఆధిపత్య దురహంకారులు
- రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా బీజేపీ ధోరణులు
- అంబేద్కర్ చూపిన బాటలోనే చారిత్రిక తెలంగాణ ఉద్యమం
- ఆ మహానీయుడి ఆశయాలకను గుణంగా కేసీఆర్ పదేళ్ల పాలన
- అంబేద్కర్ ఆశయాల సాధనకు పునరంకితమవుదాం
- బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి




రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సమసమాజ స్ఫూర్తి కాంగ్రెస్ పార్టీకి నచ్చదని, అసలు ఆయన రాసిన రాజ్యాంగాన్నే బీజేపీ మెచ్చదని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి విమర్శించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సొనవారం ఆయన మాట్లాడుతూ ఈ రెండు జాతీయ పార్టీల అగ్ర నేతలు ఆధిపత్య దురంహ కారులు అని, బడుగు, బలహీనవర్గాల వారిని సహించలేరని ధ్వజమెత్తారు. రాజ్యాంగాన్ని తన అవినీతి, అక్రమాలు, అవకాశవాద విధానాలకు అనుగుణంగా కాంగ్రెస్ ఇష్టా రాజ్యంగా సవరణలు చేసి అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడిచిందన్నారు.రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా బీజేపీ ధోరణులు ఉన్నాయని, అంబేద్కర్ రాజ్యాంగం స్థానంలో బీజేపీ ఎజెండాకు అనుగుణంగా మరో రాజ్యాంగాన్ని తెరపైకి తెచ్చే దుష్ట తలంపుతో ఉందని ఆయన మండిపడ్డారు. దేశంలో వేళ్లూనుకు పోయిన కుల వ్యవస్థను రూపు మాపి సమసమా జాన్ని స్థాపించాలని అంబేద్కర్ కలలు గన్నారని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. భారత జాతికి వెలుగులు ప్రసాదించాలని తపించిన అభినవ సూర్యుడు అంబేద్కర్ అని ఆయన అభివర్ణించారు. ఆధిపత్యవాదుల దురహంకారాన్ని బద్దలు కొట్టి బలహీనులకు ప్రశ్నించే గొంతుకనిచ్చిన సమతా మూర్తి అంబేద్కర్ అని ఆయన కొని యాడారు. రాష్ట్రం ఏర్పాటుకు పార్లమెంట్ తీర్మానం చేస్తే సరిపోతుందన్న అంబేద్కర్ మాటే తెలంగాణ ఉద్యమానికి బాటలు వేసిందన్నారు. అంబేద్కర్ ముందుచూపే అసెంబ్లీలో మెజార్టీ మద్దతు లేకపోయినా తెలంగాణ రాష్ట్రం సాకారమవడానికి కారణమైందని ఆయన తెలిపారు. అంబేద్కర్ స్ఫూర్తితో ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రంలో ఆ మహానీయుడి ఆశయాలకను గుణంగానే తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల పాలన సాగి అభివృద్ధి పథంలో పురోగ మించిందన్నారు. అధికారంలో ఉన్నా లేకపోయినా అంబేద్కర్ మాటే తన బాటగా ఆయన ఆశయాల సాధనే లక్ష్యంగా కేసీఆర్ కృషి చేస్తున్నారని జీవన్ రెడ్డి పేర్కొన్నారు.అంబేద్కర్ స్ఫూర్తికి కట్టుబడి పాలన సాగేలా దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ సెక్రటేరియట్ కు ఆయన పేరు పెట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అంబేద్కర్ నుంచి భావితరాలు స్ఫూర్తి పొందేలా ప్రపంచంలోనే ఎత్తైన 125 అడుగుల విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున ప్రతిష్టించిన ఘనత కేసీఆర్ దన్నారు.అంబేద్కర్ ను అవమానించేలా రేవంత్ రెడ్డి పెత్తందారీ పాలన సాగుతోందని ఆయన మండిపడ్డారు. దళిత సోదరులలో పేదరికాన్ని నిర్మూలించడం కోసమే కేసీఆర్ దళిత బంధు పథకాన్ని అమలు చేశారని జీవన్ రెడ్డి గుర్తు చేశారు.కానీ దళితబంధును రద్దుచేసిన రాక్షస పాలన నిమ్న జాతులంటే గిట్టని కాంగ్రెస్ దని ఆయన మండిపడ్డారు. అధికారం ఉన్నా లేకపోయినా బీఆర్ఎస్ అంబేద్కర్ బాట వీడదని, ఆయన ఆశయాల సాధనకు కృషి చేస్తూనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు పునరంకితమవుదామని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## వివక్ష లేని సమాజ నిర్మాణ సామాజిక శాస్త్రవేత్త డాక్టర్. అంబేద్కర్



మండల విద్యాశాఖ అధికారి దామల పుల్లయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

నవభారత నిర్మాణంలో వివక్ష లేని సమ సమాజ స్థాపన ధ్యేయంగా విలువలతో కూడిన మానవ వనరుల అభివృద్దే ఆశయంగా ప్రజాస్వామిక లౌకిక గణతంత్ర రాజ్యాంగ రూప కల్పనలో తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప సామాజిక శాస్త్రవేత్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కేఎల్ యూనివర్సిటీ ఆచార్యులు యంగల అమరయ్య అన్నారు, సోమవారం కలకోట బస్టాండ్ సెంటర్లో తోటపల్లి సాల్మన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, యంగల అమరయ్య,పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ వనరుల అభివృద్ధిలో విద్య కీలకము అన్నారు విద్యాభ్యాసం ద్వారా జ్ఞానముతో పాటు సమస్త కార్యములను సాధించవచ్చు అన్నారు, నేటి యువత పెడదారి పట్టకుండా అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకుని విలువలతో కూడిన విద్యను అభ్యసించి కుటుంబాల అభివృద్ధికి దోహదపడాలని గుర్తు చేశారు, రాజ్యాంగఫలాలు అందరికీ సమానంగా అందాలని ఆనాటి పాలకులతో వివిధ సమావేశాలలో తన వాగ్దాటి వినిపించి ప్రత్యేకమైన హక్కులు సాధించిన ఘనత అంబేద్కర్ దన్నారు అటువంటి మహనీయుని జయంతిని ఘనంగా నిర్వహించడం మన బాధ్యతని గుర్తు చేశారు,మండల విద్యాధికారి డి.పుల్లయ్య మాట్లాడుతూ రాజ్యాంగం రచనలో అయన కృషి ఎనలేనిదన్నారు. లెక్చరర్ సుధాకర్ మాట్లాడుతూ తన కుటుంబం కంటే పిల్లలకంటే ప్రజాసేవలోనే అయన పాటుపడ్డారని అన్నారు పిల్లలు ఆంగ్లంలో పట్టు సాధించాలన్నారు, బి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు అనుభవిస్తున్న విద్యా రాజకీయ రిజర్వేషన్ లు అయన బిక్షే అన్నారు. ఆంగ్లం లో అనర్గలముగా మాట్లాడిన చిన్నారులను పలువురు అభినందించారు, అనంతరం బస్టాండ్ లో అయన విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల విద్యాధికారి దామాల పుల్లయ్య, డిగ్రీ కళాశాల అధ్యాపకులు బండి సుధాకర్, బండి ప్రసాద్, ప్రభుత్వ ఉపాధ్యాయులు అబ్బూరి రాజ వేణు, గ్రామ పెద్దలు తోటపల్లి సాల్మన్, కొత్త బండ్ల పురుషోత్తం, యంగల సుందర్రావు, బందెల ముత్తయ్య, సుంకర యేసు బాబు, తోటపల్లి ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంగన్వాడీ కేంద్రంలో అంబేద్కర్ జయంతి



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి: గాంధారి మండలంలోని తిప్పరం గ్రామంలో సోమవారం అంగన్వాడీ కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో గ్రామస్తులు, అంగన్వాడీ సిబ్బంది, మరియు పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ జీవిత చరిత్ర ఆయన చేసిన కృషిని గురించి సిబ్బంది వివరించారు. పిల్లలకు స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. అంగన్వాడీ టీచర్ మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన బాటలో నడవాలని పిల్లలకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం లో బిషన్ నాయక్, పెంటయ్య నాయక్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## మండల ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వనం చిన్నప్ప ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి ఆ మహనీయునికి ఘన నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.అణగారిన వర్గాల సంక్షేమం, మహిళల సాధికారత కోసం బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర రాష్ట్రానికి అంబేద్కర్ రాజ్యాంగం ప్రజా పాలనకు దిక్సూచి అని గుర్తుచేశారు. ఆ మహనియుని ఆశయాల స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతి కోసం ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి నిర్ణయాలతో సామాజిక న్యాయం కోసం కృషి చేస్తోందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ అంబేద్కర్ గారి పేరిట నాలెడ్జ్ సెంటర్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా నాణ్యమైన విద్యను, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అవకాశాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. బాబాసాహెబ్ గారి స్వప్నాలను నిజం చేయడానికి అందరూ కలిసి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వనం చిన్నప్ప, జిల్లా కాంగ్రెస్ నాయకులు మడుపల్లి భాస్కర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కిలారు మనోహర్ బాబు,మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ కొప్పుల గోవిందారావు, మండల కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున, మండల సీనియర్ కాంగ్రెస్ చాట్ల చంద్రం, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి తడకమళ్ళ రమేష్, సీతంపేట గ్రామ మాజీ సర్పంచ్ నారపోగు కొండల్ రావు,చిర్ర సుబ్బయ్య, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్ కే పాషా,చింతకాని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.కె అబ్దుల్ మజీద్, మండల సేవాదళ్ అధ్యక్షులు పర్చగాని సతీష్, మండల యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గోద ప్రసాద్,మైనార్టీ నాయకులు ఎస్.కె కాశీం, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో గావ్ చలో బస్తి చలో కార్యక్రమం



టైమ్స్ ఆఫ్ వార్త -బిక్కనూర్

భారతీయ జనతా పార్టీ బిక్క బిక్కనూరుమండల శాఖ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 46 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పెద్ద మల్లారెడ్డి గ్రామంలో సోమవారం గావ్ చలో - బస్తీ చలో అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నల్లపోచమ్మ గుడి లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టి ఆలయ పరిసరాలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా కార్యదర్శి రాయపల్లి సంతోష్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశాన్ని విశ్వగురువుగా చేయాలన్నదే బీజేపీ పార్టీ ముఖ్య ఉద్దేశమని, 2047 నాటికి వికసిత్ భారత్ లో భాగంగా ప్రపంచంలో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ రూపొందుతుందని అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో గావ్ చలో కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృశ్య పార్టీని శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన మరింత పటిష్ట స్థితికి తీసుకోవలసిన అవసరం ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉప్పరి రమేష్, గ్రామ అధ్యక్షులు మెట్టు స్వామి, చిన్నోళ్ల శంకర్, ముదం శ్రీనివాస్, బండమీద రాజు, ఆకుల స్వామి, ఎర్రోళ్ల మహిపాల్, పంగసంజీవ్ రెడ్డి, మెట్టు బాబు, సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, మండల శాఖ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి...



టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా బాన్సువాడలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆ మహనీయుని విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ,రాష్ట్ర ఆగ్రోస్ఛైర్మన్కాసులబాలరాజు.ఈ కార్యక్రమంలో పోచారం వెంట పాత బాన్సువాడ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీగా బైక్ ర్యాలీలో పాల్గొన్న అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బాన్సువాడ పట్టణ ప్రజా ప్రతినిధులు,నాయకులు, అంబేద్కర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులు అర్పించారు.

## బారాస ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ బి ఆర్ ఎస్ పార్టీ అద్వర్యం లో అంబేద్కర్ 134వ జయంతి గనంగా నిర్వహించడం జరిగింది, బాన్సువాడ మాజి మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ మాట్లాడుతు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారన్నారు అలాగే భారత రాజాంగాన్ని 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల శ్రమించి భారత రాజాంగాన్ని రచించిన మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌లి అని కొనియాడారు, ఈ కార్యక్రమములో చాకలి మహేష్, రమేష్ యాదవ్,చాకలి సాయిలు, శివ సూరి, సంజయ్ యాదవ్, గౌస్,శంకర్, గోపాల్, నాగరం సంజీవ్, మ్యతరి మొగులయ్య,ఆటో మౌలా, తడితరులు, పాల్గోనడం జరిగింది.

## గ్రూప్-1 ఫలితాల్లో భారీ కుంభకోణం

(మొదటి పేజీ తరువాయి)..

పరీక్ష రాస్తే 74 మంది ఎంపికయ్యారని, 25 సెంటర్లలో 10 వేల మంది పరీక్ష రాస్తే 69 మంది మాత్రమే ఎంపికయ్యారని అన్నా రు. 654 మందికి ఒకేలా మార్కులు ఎలా వచ్చాయని అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేత, మాజీ ఎంఎల్‌సి రాములు నాయక్ కోడలికి 206 రాంక్ వచ్చిందని, ఎస్‌టి కేటగిరీలో ఆమెకు మొదటి రాంక్ వ చ్చిందని తెలిపారు. ఆమె సెంటర్ నెంబర్ 19లో పరీక్షలు రాశారని, 18, 19 సెంటర్లు కోఠి ఉమెన్స్ కళాశాలలో ఉన్నాయని పేర్కొన్నారు. ఆ సెంటర్లలో మహిళలకే అవకాశం ఇచ్చారని, మహిళలకే సెంటర్లు ప్రత్యేకంగా ఎందుకు ఏర్పాటు చేశారని ప్రశ్నించారు. ఉర్దూ మీడియంలో తొమ్మిది మంది పరీక్షలు రాస్తే ఏడుగురికి ఉద్యోగాలు వచ్చాయని, తెలుగు మీడియంలో 7,800 మంది రాస్తే 70 మందికి ఉద్యోగాలు వచ్చాయని, ఇంత తక్కువ ఎలా వస్తాయని అడిగారు.

## జాన్కంపేట్‌లో బోనాల పండుగ...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామంలో ముదిరాజ్ సోమవారం బోనాల పండుగ ఉత్సవాలను ప్రారభించారు. గ్రామ శివారులోని పెద్దమ్మ ఆలయంలో మహిళలు పూజలు నిర్వ హించారు. గ్రామ స్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించు కున్నారు. తమను సుఖ సంతోషాలతో ఉంచాలని అమ్మ వారికి మొక్కులు మొక్కు కున్నారు. అనంతరం అన్నదాన కార్య క్రమం ఏర్పాటు చేశారు.నేడు పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించనున్నట్లు ముదిరాజ్ సంఘ కుల పెద్దలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని నాగులవంచ జగ్గమ్మ హెూటల్ సెంటర్లో ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం పార్టీ నాగులవంచ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆలస్యం కృష్ణమూర్తి , మండల నాయకులు తోటకూరి వెంకట నరసయ్య డివిజన్ కమిటి సభ్యులు ఆలస్యం రవి , రౌతు అప్పారావు, కందరబోయిన కొండలరావు , బైరు రామయ్య ,బైరు శ్రీరాములు, పరిటాల వెంకటి, నల్లగొర్ల వెంకన్న ,కిన్నెర శీను, గంధం నాగార్జున ,గుమ్మడి నవీన్ ,గోనె సాయి, యారదేశి నరసింహ రావు,తుపాకుల రాధా మొదలైన వారు పాల్గొని నివాళులర్పించారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# సిపిఎం కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సిపిఎం కెవిపిఎస్ ఆధ్వర్యంలో బోనకల్ మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. బోనకల్ మండల కేంద్రంలోని సిపిఎం ఆఫీ నందు అంబేద్కర్ మరియు జ్యోతిరావు పూలే చిత్రపటాలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దొండపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్ మాట్లాడుతూ భారతదేశ ప్రజలందరికీ అన్ని రంగాలలో సమాన హక్కులు పొందుటకు, అన్ని తరగతుల వారికి ఆర్థిక ,రాజకీయ, సామాజిక న్యాయం చేకూర్చుటకు అంబేద్కర్ తన మేధస్సును ఉపయోగించి రాజ్యాంగాన్ని రచించారని తెలియజేశారు. అనంతరం పార్టీ ఆఫీసు నుండి రైల్వే బ్రిడ్జి మీదుగా ఖమ్మం సెంటర్ వరకు అక్కడ నుండి తిరిగి రైల్వే బ్రిడ్జి మీదుగా రావినూతల హై స్కూల్ వద్ద ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహం వద్దకు బైక్ ర్యాలీ



నిర్వహించారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మడిపల్లి గోపాలరావు మాట్లాడుతూ కుల వివక్షత, అంటరానితనం వంటి సామాజిక రుగ్మతలకు అంబేద్కర్ గురయ్యారని ఇటువంటి రుగ్మతలకు భారత దేశ ప్రజలు గురికాకూడదని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగాన్ని రచించి ప్రజలకు అందజేశారని కానీ బిజెపి ప్రభుత్వం మనువాదాన్ని మరల తీసుకొచ్చి ప్రజల మధ్య వివక్షతలు సృష్టించడానికి ప్రయత్నం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి ప్రయత్నాలు ఒక్క సిపిఎం మాత్రమే ఎదుర్కొంటుందని మాతోపాటు ప్రజలు కూడా కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమాలలో బోనకల్ పార్టీ మండల కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, గుగులోతు నరేష్, పిల్లలమర్రి అప్పారావు, తెల్లాకుల శ్రీనివాసరావు, దొండపాటి సత్యనారాయణ, నోముల పుల్లయ్య, శాఖ కార్యదర్శులు కొంగర గోపి, ఉప్పర శ్రీను, పెద్దప్రోలు రామారావు, పిక్కల సీతారాములు, పార్టీ నాయకులు నిమ్మతోట ఖాన, నీలకంఠం రాము, నారపోగు జాన్ సైమన్, జోనబోయిన గురవయ్య, పెద్దప్రోలు కోటేశ్వరరావు, బోయినపల్లి వీరబాబు, గండు సైదులు, కెవిపిఎస్ నాయకులు కర్లకుంట నరేష్, మంద సత్యానందం, కోట కాటయ్య, ఏసు పోగు బాబు తదితరులు పాల్గొన్నారు

# ఎడపల్లి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

భారత రాజ్యాంగ రచయిత డా.అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకొని ఎడపల్లి మండల కేంద్రంలో జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ మేరకుమండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్ద ఎడపల్లి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అంతకు ముందు.యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీని ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షుడు దల్లా సురేష్ బైక్ ర్యాలీని జండా ఊపిరి ప్రారంభించగా గ్రామంలో జై భీం నినాదాలు చేస్తూ యువకులు ర్యాలీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మేతరి గంగాధర్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్ పోల మల్కారెడ్డి, ఆయాసంఘాల దళిత సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

# 'మాక్లూర్'లో రాజ్యాంగ రూపకర్త జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్





మాక్లూర్ కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో రాజ్యాంగ రూపకర్త డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ జయయంతిని అంబేద్కర్ యువిజన సంఘాల యువకులు, నాయకులు, ఘనంగా జరుపుకొన్నారు. మాక్లూర్ కేంద్రంలో యంగ్ స్టార్ యూత్ సభ్యులు. అంబెడ్కర్ యువనాయకుడు సం ఘం యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. మాక్లూర్ కేంద్రం శుభాస్ కూడలి వద్దగల అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి జైభీమ్ అంటూ నినాదాలు చేశారు. సందర్భంగా జైభీమ్ యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎం పి ఓతోపారం శ్రీనివాస్, గ్రామ సెక్రెట్రి రాకేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబెడ్కర్ రాజ్యాంగం రూపకర్త అని ఆయన చూపిన అడుగుజాడల్లో యువత పయనించాలన్నారు. యంగ్ స్టార్ యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ తరతరాల పీడన అణిచివేత, విపక్షా నుంచి బలహీనవర్గాలకు విముక్తి చేయటానికి జీవితాంతం కృసి చేసిన మహానేత అని అన్నారు.సమస్త వ్యవస్థలో సమాన హక్కులకోసం తపించిన మాదర్శమూర్తి డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ అని అన్నారు.భారత దేశానికి వెలకట్టలేని సేవలంధించి భవిషత్ తరాలకు సైతం ఆదర్శ మూర్తిగా నిలిసిన మహెూన్నత నేత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ అని అన్నారు.

# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్‌కు ఘన నివాళి.

పాల్గొన్న ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డేగల వేలాద్రి

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్




రాజ్యాంగ రూపశిల్పి,భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ప్రెస్ క్లబ్ -1 ఆధ్వర్యంలో మండల పరిధిలోని రావినూతల ఉన్నత పాఠశాల వద్ద ఉన్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డేగల వేలాద్రి మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అంటరానివారుగా పరిగణించబడే పేద కుటుంబంలో పుట్టినా ఎదురుచూపులు కాచుకుంటూ ఎదిగి వచ్చారన్నారు. సాంఘిక పరమైన ఆర్థికపరమైన అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారు.ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విదేశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి జాతి గర్వించే స్థాయికి ఎదిగారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు బానోతు శ్రీనివాస్ రాథోడ్,మందా సత్యానందం , వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ కే బడే, కోశాధికారి షేక్ బాజీ షరీఫ్, దారెల్లి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన సీఎస్ఐ చర్చ్ ప్రతినిధులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ భీమ్రావు అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని స్థానిక సీఎస్ఐ చర్చ్ ప్రతినిధులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఎస్ఐ చర్చ్ ఫాదర్ ప్రెస్బిటర్ ఇంచార్జ్ రెవరెండ్ సి. హెచ్. జార్జ్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పూలాంగ్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన వేడుకల్లో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సహాయక గురువు రెవరెండ్ బి. ప్రకాష్, పాస్టరేట్ సెక్రటరీ దాసరి సుధీర్ ప్రకాష్ రావు, పడితమ్ జయప్రద్, చాల్స్ విలియం లక్, జయానంద్ ప్రిస్లీ, ఆనంద్ మైఖేల్, థామస్, స్కాట్సన్ హ్యారి, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు కట్ట వెంకటేశ్వర్లు ఎరుకల ఆధ్వర్యంలో చింతకాని మండల ఎస్సై నాగులు మీరా గారు ముఖ్య అతిథిగా అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎస్సై నాగులు మీరా మాట్లాడుతూ అంబేద్కర్ గారు చిన్నతనం నుంచి అంటరానితనాన్ని ఎదుర్కొన్నారని, ఎన్నో కష్టాలను, అవమానాలను, బాధలను, భరించుకుంటూనే ప్రపంచంలో ఎవరు చేయని డిగ్రీలు చేశారని, చదువు ద్వారానే గొప్ప జ్ఞానం సంపాదించి ప్రపంచ మేధావిగా ఖ్యాతి గడించారాని, ఆయన రాసిన రాజ్యాంగం ద్వారానే భారతదేశం లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనార్టీ, అగ్రకులాల పేదలందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం దక్కుతుందని,రాజ్యాంగం ద్వారానే భారత దేశ స్థితిగతులు మొత్తం ఆధారపడి ఉన్నాయని, రాజ్యాంగాన్ని అనుసరించే దేశ వ్యవస్థ మొత్తం నడుస్తుందని, ప్రతి ఒక్కరికి అంబేద్కర్ ఆదర్శం కావాలని ఆయన బాటలోనే నడుచుకొని ప్రతి ఒక్కరు గొప్ప చదువులు చదవి దేశ అభివృద్ధిలో బాగస్తులు కావాలని కోరారు. ఒక్క చదువు ద్వారానే జ్ఞానం పెంపొందుతుందని ప్రతి వ్యవస్థ అర్థం అవుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి రవీంద్ర, మండల అధ్యక్షుడు చెర్ర ఉపేందర్, అధికార ప్రతినిధి చాట్ల రాజేష్, ప్రధాన కార్యదర్శి వేల్పుల హరికృష్ణ, ప్రచార కార్యదర్శి కుక్కల దిలీప్, దారెల్లి నాగరాజు, వేల్పుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# విద్యతో మానవ జీవితంలో వెలుగులు

ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. జకర్య్య ఆనంద్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సమాజానికి విద్య అనేది మానవ జీవితంలో వెలుగులు నింపేది అని ప్రాజెక్ట్ ఆఫీసర్ వి. జెకర్యా ఆనంద్ అన్నారు. విక్టరీ ఆఫ్ ప్రేయర్ మినిస్ట్రీస్ సొసైటీ ద్వారా వయోజన విద్య ఇనాగరేషన్ ప్రోగ్రాం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంలో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని సూచించారు. విద్య అన్నిటికి మూలం అని,ఎంతోమంది పేదలు నాణ్యమైన విద్యను పొందలేకపోతున్నారని,దానికి మౌలిక సదుపాయాలు,ఆర్థిక స్తోమత కారణాలుగా నిలుస్తున్నాయన్నారు. వీటిని అధిగ మించేందుకు తమ వంతు బాధ్యతగా సహకారం అందించాలన్నారు. 10 నెలల పాటు జరిగే ఈ వయోజన విద్య కార్యక్రమ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా జిల్లా అధ్యక్షుడు జే. మంగీలా,తానాజీ,తులసి, అశోక్, వడ్డెర కమ్యూనిటీ డేవిడ్, ఇద్దరు ప్రాజెక్టు ఆఫీసర్లు, 15 మంది టీచర్లు పాల్గొన్నారు.

# జాన్కంపేట్ లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామంలో బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి శ్రీనివాస్,బిల్లారామ్మోహన్ లు స్థానిక నాయకులతో కలిసి సిఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం అందజేశారు.ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామానికి చెందిన ఇద్దరు ఆసు పత్రిలో వైద్యం చేయించుకొన్నారు.ఆర్థిక పరిస్థితులు బాగాలేక పోవడంతో సిఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ మంజూరైనట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈసందర్బంగా బాధితులు చెక్కుమంజూరు చేసినందుకు మాజీ ప్రజాప్రతినిధులకు,నాయకులకు,ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# అంబేద్కర్ కుల వివక్షతపై అలుపెరగని పోరాటం

రెంజల్ మాజీ వైస్ ఎంపీపీ యోగేష్



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్

దళిత,బహుజన వర్గాల ఆశాజ్యోతి,అంటరానితనం వివక్షలపై అలుపెరుగని పోరు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అని రెంజల్ మాజీ వైస్ ఎంపీపీ యోగేష్ అన్నారు.ఈ మేరకు రెంజల్ మండలంలోని నీల గ్రామంలో నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకుడు రాఘవేంద్ర అంబేద్కర్ యువజన సంఘం నాయకులు శేఖర్,చింటూ,శివ,గంగాధర్,పోశెట్టి, పాల్గొన్నారు.

# దేశంలో అందరికీ మేలు చేకూర్చిన వ్యక్తి అంబేద్కర్ : వడ్డీ మోహన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





రాజ్యాంగం ద్వారా దేశంలో అణగారిన,నిమ్న జాతులతో పాటు అన్ని వర్గాల వారికి మేలు చేకూర్చిన వ్యక్తి అంబేద్కర్ అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి అన్నారు.అన్నారు.సోమవారం ఎడపల్లి మండలంలోని సాటాపూర్ గేట్ వద్ద మండల దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో మోహన్ రెడ్డి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ...అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా అన్ని మతాలకు సమాన గౌరవం లభించ్చిందని మనమందరం ఈరోజు స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే అది కేవలం అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఇంద్రకరణ్,బోధన్ నియోజకవర్గం బిజెపి కన్వీనర్ శ్రీధర్, జిల్లా నాయకులు రాంచందర్, మల్లెపూల శ్రీనివాస్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
15-04-2025


## కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

### భారతీయులకు ఒక గొప్ప వరం భారత రాజ్యాంగం

### జిల్లా నాయకులు కర్లకుంట నరేష్ మండల అధ్యక్షులు మంద సత్యానందం



టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా మండల పరిధిలో రావినూతల గ్రామంలో ప్రభుత్వ పాఠశాల వద్ద ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి సోమవారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు కర్లకుంట నరేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా జిల్లా నాయకులు నరేష్, మండల అధ్యక్షులు మంద సత్యానందం,లు మాట్లాడుతూ. భారతదేశ ప్రజలందరికీ అన్ని రంగాల్లో సమాన హక్కులు కల్పించారని ఆర్థిక రాజకీయ సామాజిక న్యాయ రంగాలలో ప్రజలందరికీ హక్కులు కల్పించారని బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రభుత్వాలు కుల మతాల మధ్య గొడవలు సృష్టిస్తున్నారని మనువాదాన్ని మరలా తీసుకొచ్చి ప్రజల మధ్య వివక్షతలు సృష్టించ డానికి ప్రయత్నం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ సీనియర్ నాయకులు కోట కాటయ్య, నోముల పుల్లయ్య, ఉప్పర శ్రీను ఏసుపోగు బాబు, పేరాబత్తిని వెంకట్రావు, పెద్దప్రోలు కోటేశ్వరరావు, పెద్దప్రోలు రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రాకుండా అడ్డుకుంటే జానారెడ్డి చరిత్రహీనుడే

### దొనకొండ రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రాకుండా జానారెడ్డి అడ్డుకుంటే చరిత్రహీనుడేనని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దొనకొండ రమేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జానారెడ్డి మతిభ్రమించి మాట్లాడుతు న్నారని, తెలంగాణ రాష్ట్రం కోసం పదవులను త్యాగం చేసిన చరిత్ర కోమటిరెడ్డి బ్రదర్స్ ది అని, జానారెడ్డి మంత్రి పదవుల కోసం లెటర్స్ సిఫార్సు చేయడం సరికాదని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్సీగా బరిలో నిలిచి గెలిచారని, తర్వాత స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎవరు బరిలో లేకపోవడంతో రాజగోపాల్ రెడ్డి సతీమణిని నిలబెట్టి కాంగ్రెస్ పార్టీని కాపాడిన చరిత్ర రాజగోపాల్ రెడ్డిది అన్నారు. అధికారంలో లేనప్పుడు జానారెడ్డి పార్టీ కోసం ఏం చేశారో చెప్పాలని, జానారెడ్డి కుమారుల రాజకీయ లబ్ధి కోసమే పార్టీని వాడుకున్నారే తప్ప కార్యకర్తలను పట్టించుకోలేదని, జానారెడ్డి కొడుకుల గెలుపు కోసం కోమటిరెడ్డి బ్రదర్స్ వెన్నంటే ఉన్నది నిజం కాదా అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 30సంవత్సరాలుగా ఉన్న నీవు నల్గొండకు ఏం చేయలేదని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రూ.5ల భోజనం చేసి కేసీఆర్ ను మెచ్చుకున్న చరిత్ర జానారెడ్డిది అన్నారు. భువనగిరి ఎంపీగా గెలిచి ఈ ప్రాంతంలోని పేద ప్రజల కోసం, నిరుద్యోగుల కోసం సేవ చేసిన వ్యక్తి రాజగోపాల్ రెడ్డి అని, మంత్రి పదవి అనేది అడుక్కుంటే వచ్చేది కాదని కెపాసిటీని బట్టి వస్తుందని దుయ్యబట్టారు. ఇప్పటికైనా జానారెడ్డి పద్ధతి మార్చుకొని రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి వచ్చేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెర్విరాల రాములు, వగలగాని దశరథ, కాసర్ల రాములు, కాసర్ల చంద్రయ్య, నకిరేకంటి అయోధ్య, దాచుపల్లి సతీష్, ఓర్సు క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## భారతరాజ్యాంగం వలనే నేను ఎమ్మెల్యే అయ్యా

### తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండలం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి నీ ఉద్దేశించి శాసనసభ్యులు మందుల సామేల్ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ మండల సభ్యులు హాజరయ్యారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మందుల సామిల్ మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అదేవిధంగా ఒక తాత్వికుడు ఒక మేధావి అనేక వైవిధ్యాలను సమన్వయించగలరు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే నేను ఎమ్మెల్యేగా ఉ న్నానని ప్రతి ఒక్కరూ ఆయన రాజ్యాంగం ద్వారా లబ్ధి పొందాలని సూచించారు. అనంతరం . ఆయన్ని భారతీయ పునర్నిర్మాణ కర్తగా ఆవిర్భవించ చేసింది ఈ క్రమంలో ఆయన భారతీయ దారుషణకుడిగా మహాత్మా పూలే సావిత్రిబాయి పూలే విద్యా విప్లవాన్ని నూతన రాజకీయ ప్రత్యామ్నాయంగా ప్రచారం చేశారు ఆయన రాజకీయ ఉద్యమంలో సిద్ధాంత బలం ఉంది పునర్నిర్మాణ ప్రణాళిక ఉంది అంబేద్కర్ స్థాపించిన ఇండియన్ లేబర్ పార్టీ 1997లో బొంబాయి ప్రెసిడెంట్ లో కాంగ్రెస్కు పట్టిష్టమైన ప్రతిపక్ష గా వ్యవహరించారు ఆయన రచించిన రాజ్యాంగంలోనే మన దేశ ప్రజలు ఇప్పటికీ నడవడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి రైతు సేవా సహకార సంఘ చైర్మన్ గుడిపాటి సైదులు , తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షులు రాంబాబు నాగరాజు జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కొండరాజు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు పులి సత్తెమ్మ , స్థానిక కాంగ్రెస్ నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు దళిత బిడ్డలు పాల్గొన్నారు.

## తుంగతుర్తి మార్కెట్ యార్డ్‌లో అంబేద్కర్ జయంతి ఉత్సవం

### వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి

టైమ్స్ ఆప్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)





తుంగతుర్తి మండల పరిధిలోని నూతన మార్కెట్ యార్డులో ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా తుంగతుర్తి మార్కెట్ చైర్మన్ గిరిధర్ రెడ్డి పత్రిక సమావేశంలో మాట్లాడుతూ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి జయంతిని మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట వెంకన్న పలువురు డైరెక్టర్లతో భారత రాజ్యాంగ నిర్మాత అట్టడుగు వర్గాల భాగ్యవిధాత యావత్తు జాతికి నిత్య స్ఫూర్తి ప్రదాత కోట్లాదిమంది జీవితాల్లో వెలుగు నింపిన అక్షరాన్ని ఆయుధంగా మలిచి జ్ఞానాన్ని ప్రపంచ ఎల్లలు దాటిన భారత రాజ్యాంగ నిర్మాతడాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతిని ఘనంగా జరుపుకోవడం జరిగిందన్నారు ఆ మహాదేవుడు విగ్రహానికి చిత్రపటాలకు పూలమాలలు వేసి జయంతిని దేశ ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. అంబేద్కర్ తండ్రి బ్రిటిష్ సైన్యంలో సైనిక ఉద్యోగి కారణంతో మౌ నుండి బొంబాయికి కాపురం మారింది దీంతో అంబేద్కర్ తల్లిదండ్రుల సంరక్షణలో మంచి క్రమశిక్షణతో పెరిగిన బాలుడు అంతేకాదు బాల్యం నుండే మంచి మేధావి చురుకైన విద్యార్థిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. ఈ కార్యక్రమంలో డి.సి.సి. బి అధ్యక్షుడు గుడిపాడు సైదులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంగరి.గోవర్ధన్ మార్కెట్ డైరెక్టర్లు గ్రామ శాఖ అధ్యక్షుడు రాంబాబు జిల్లా యువజన కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవాలయ చైర్మన్ ఎలగందుల సంజీవ దేవాలయ కమిటీ డైరెక్టర్లు పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ.గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా భారతరత్న అంబేద్కర్ జయంతి

### పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన గాడి పెళ్లి శ్రవణ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త – రాజాపేట రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



భారతరత్న, భారత రాజ్యాంగ రూపశిల్పి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆయనకు శతకోటి వందనాలు.. రఘునాథపురంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి.. ఘన నివాళి అర్పించిన... రఘునాథపురం తాజా మాజీ సర్పంచ్ యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గాడి పెల్లి శ్రవణ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సామల భాస్కర్.

## నూతన దంపతులకు అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేసిన బానోతు కొండ

### హక్కుల సూర్యుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బానోతు కొండ మాజీ జెడ్పిటిసి

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



మండల కేంద్రంలోనీ ఎస్సీ కాలనీకి చెందిన అంతోటి రామారావు –లక్ష్మి దంపతుల కుమార్తె అంతోటి తిరుపతి రాణి రంజిత్ కుమార్లను బోనకల్ మండలం మాజీ జెడ్పిటిసి బానోతు కొండ ఆశీర్వదించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటాన్ని నూతన దంపతులకు బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా కొండ మాట్లాడుతూ... నూతన వధూవరులు అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని నూతన వధూవరులను కోరారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ హక్కుల సూర్యుడని, ఆయన రాసిన రాజ్యాంగం ద్వారానే అనగానే వర్గాలకు ప్రతిఫలాలు అందుతున్నాయని, అంబేద్కర్ రాజ్యాంగం రాసి ఉండకపోతే మన భారతదేశ పరిస్థితి ఎలా ఉండేదో ఒక్కసారి ప్రతి ఒక్కళ్ళు ఊహించుకోవచ్చని, ఈరోజు కొంతమేరకు నిరుపేదలు చదువుకొని ఉద్యోగాలు చేస్తున్నారంటే అది అంబేద్కర్ ఆలోచనల ద్వారానే సాధ్యమైందని కొండ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మంద హైమావతి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తేళ్లూరి రమేష్, అంతోటి రాంబాబు, అంతోటి ముత్తుస్వామి, ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా నాయకులు మందా అశోక్, బోడా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి

టైమ్స్ ఆఫ్ వార్త –మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కేవలం ఎస్సీ ఎస్టీ వర్గాల కు మాత్రమే చెందినవాడు కాదు ఆయన మన అందరి దైవం రాజ్యాంగ నిర్మాత, ప్రజాస్వామ్యానికి రాజ్యాంగంతో ప్రాణం పోసిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబెద్కర్ అందరికీ స్ఫూర్తిదాయకం అంబేద్కర్ యూవజన సంఘం నాయకులు జినక శేఖర్ భారత రాజ్యాంగ రూపశిల్పిగా బహుముఖ ప్రజ్ఞశాలిగా నిరాజనాలు అందుకుంటున్న మహనీయులు ఆయన మనకు అందించిన ఆదర్శ మార్గంలో పయనిస్తూ ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూన్నా నేడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా చిన్నగూడూర్ మండల కేంద్రంలోమండల అంబెద్కర్ యూవజన సంఘం నాయకులు జినక శేఖర్ అధ్యక్షతన అంబేద్కర్ సెంటర్ నందు బాబాసాహెబ్ డాక్టర్ బి,ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన డోర్నకల్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గునిగంటి కమలాకర్, కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకులు మూల మురళీధర్ రెడ్డి ఈసందర్భంగా డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని అన్నారు. అటువంటి మహానేత రాజ్యాంగ స్ఫూర్తిని అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని వారి కుట్రను తిప్పికొట్టేందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ లిరాజ్యాంగ పరిరక్షణ యాత్ర కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నదని అన్నారు. అణగారిన వర్గాలకి డా బి ఆర్ అంబేద్కర్ ఆశా కిరణం అని బడుగు బలహీనుల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు డాక్టర్ బి అర్ అంబెద్కర్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి ,రావుల ప్రమోద్ రెడ్డి డోర్నకల్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గునిగంటి కమలాకర్ మండల మాజీ జడ్పీటీసీ మూల సునీతమురళీధర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూగులోత్ బిక్కు నాయక్, మండలకాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి పట్ల కిరణ్ ,కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలుజంపాల శోభతెలంగాణ ఉ ద్యమకారులు చిత్తారి సోమన్న,సీపీఐ పార్టీ నాయకులు గునిగంటి మోహన్ గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తెం రమేష్, గాడిపల్లి అనిల్ మండల కాంగ్రెస్ పార్టీవర్కింగ్ ప్రెసిడెంట్ గాడిపల్లి జీవన్ కుమార్ మైనారిటీ సెల్ అధ్యక్షులు జంగిర్ పాషా, దాసరి శ్రీనివాస్,గంగరబోయిన శ్రీనివాస్ వాసం సుధాకర్, పట్ల గంగన్న యండి బషీర్ ,పులి చందు, సుధగాని సాయి యువజన నాయకులు వివిధ పార్టీల, ప్రజాప్రతినిధుల, మేధావులు,గ్రామస్తులు పది గ్రామ పంచాయతీ, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గొట్టిపర్తిలో అంబేద్కర్ 134 జయంతి ఉత్సవాలు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



బహుజనుల గుండెల్లో కొలువున్న మహాత్ముడు అంబేద్కర్ ఆశయాలను సాధించాలని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకన్న కొనియాడరు ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ మండలాధ్యక్షులు చింతకుంట్ల అంబేద్కర్, డీసీబీసీ మెంబర్ రవీం దర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు చిలకల వెంకన్న, సీనియర్ లాయరు రఘోతమ్ రెడ్డి, బీసీ సంఘం రాష్ట్ర కన్వీనర్ కోతి రాములు,ఉ పాధ్యాయులు రాజన్న,రమేష్ ,అరుంధతి యువజనసంఘం అధ్యక్షులు చింతకుంట్ల విఠల్, బిల్డర్ వెంకన్న,కోతి యాకయ్య ,భీమ్లా, ముత్యం యాకయ్య, శ్రీను, పరశురామ్,పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
15-04-2025


# బిఆర్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కృషి చేయాలి

- సామాజిక న్యాయం, సమానత్వసాధన ఆదర్శాలను నేటి యువత అనుసరించాలి
- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి






టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక సంస్కర్తగా బి ఆర్ అంబేద్కర్ చేసిన కృషి గాక సామాజిక న్యాయం సమానత్వ సాధన కోసం ఆయన ఆదర్శాలను దేశ ప్రజలందరూ అను సరించినప్పుడే ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. అంతేగాక బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యా ంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అడుగు జాడలలో నడుస్తూ ఆ మహనీయు ఆశయాలను కొనసాగించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన వెల్లడించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కలిగివున్న అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన 134వ జయంతి సందర్భంగా ప్రభుత్వ విప్,ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య , భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రాచకొండ భువనగిరి డి.సి.పి అక్షాంక్ష్ యాదవ్, రెవెన్యూ అదనపు జిల్లా కలెక్టర్ వీరా రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి తో పాటు వివిధ సంఘ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా ఎస్సీ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే స్వాతంత్రం తర్వాత ఎన్నో సంక్షేమ పథకా లతో దేశం ముందుకు పోతుందన్నారు. సమాజంలో బాధ్యతలను, పదవులను, సమాన విద్య, సమానత్వ హక్కులు, ప్రాథమిక హక్కులన్ని అంబేద్కర్ రాజ్యాంగంలో రాసినవే అని తెలిపారు. దేశంలో, ప్రపంచంలో ఎటువైపు చూసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మార్కు కనిపిస్తుందన్నారు. ప్రాథమిక హక్కులు, సూత్రాలను రాజ్యాంగంలో ఏర్పాటు చేసి భారత రాజ్యాంగాన్ని పూర్ణ రూపుకు తీసుకువచ్చారన్నారు. మూఢన మ్మకాలను పక్కనపెట్టి, ప్రతి మాటకు శాస్త్రీయత ఉండే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరి చారని, దాని ప్రకారమే మనందరం ముందుకెళ్తున్నామ న్నారు. విద్యార్థులు శ్రద్ధతో చదివి ,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయ సాధన కృషి చేయాలన్నారు. చదువును ఆయుధంగా తీసుకొని సామాజిక మార్పును తీసుకొచ్చిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఇతర దేశాలకు వెళ్లి చదువుకొని విజ్ఞానాన్ని సంపాదించి మన దేశ పరిస్థితులను అధిగమించి ఎలా ముందుకు వెళ్లాలో కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆనాడే రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం తో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం, ఆయన విలువల ఆధారంగానే మనం ముందుకు వెళ్తున్నామన్నారు. అణగారిన వర్గాల కోసం హక్కులు, చట్టాలను రూపొందించి భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఎన్నో అవమానాలకు గురై ,చదువు నేర్చుకుని ప్రపంచ మేధావిగా నిలబడ్డారన్నారు. ప్రపంచంలోనే అనేక రాజ్యాంగాలను చదివి దేశ రాజ్యాంగాన్ని రచించారని, ఎస్సీ, ఎస్టీ ,బీసీ హక్కులను రూపొందించడం కోసం ఆయన ఎంతో కృషి చేశారన్నారు. అలాంటి ప్రపంచ మేధావి మన దేశంలో పుట్టడం అందరికీ గర్వకారణమన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలు అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ రోజు ప్రజాస్వామ్యంతో స్వేచ్ఛ, స్వతంత్ర్యాన్ని అనుభవిస్తూ ఆనందంగా జీవిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో శోభారాణి,జె ఏ సి చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, కులాల సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి వసంతకుమారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి శ్యామ్ సుందర్, జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావు, మున్సిపల్ కమిషనర్ రాజలింగం, వివిధ సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 6వ టౌన్ పోలీస్ స్టేషను పర్యవేక్షించిన పోలీస్ కమీషనర్





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నిజామాబాద్ పోలీస్ కమీషనర్ సాయి చైతన్య నిజామాబాద్ నగరంలోని 6వ టౌన్ పోలీస్ స్టేషన్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ మొత్తం కలియతిరిగి పోలీస్ స్టేషన్ పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. రిసిప్షన్ సెంటర్ పనితీరు ను, కంప్యూటర్ సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. 5ఎస్ విధానం అమలు చేస్తున్నారా లేదా అడిగి తెలుసుకొని మొత్తం చూసారు. వాహనాల పార్కింగ్ పరిశీలించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలు సూచించారు. ప్రధానంగా ఎక్కువ ప్రమాదాలు ద్విచక్ర వాహనాదారులకు జరుగుతున్నందున, తప్పనిసరి హెల్మేట్ ధరించి ప్రయాణం చేయాల ని సూచించారు. ప్రధానంగాగంజాయి నిర్మూలనకు అధికారులకు ఆదేశాలు జారీచేయడం జరిగిందని, ఎవరయిన గంజాయికి బానిస అవుతే వారికి కౌన్సిలింగ్ చేయాలని తెలిపారు. దాని నిర్మూలనకు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సైబర్ మోసగాండ్ల నుంచి ప్రజలు మోసపోకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో గెమింగ్ అప్‌ల పట్ల ప్రజలు మోసపోకుండా ఎప్పటికప్పుడు వారికీ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సిబ్బంది సాధక బాధలు ప్రతీ ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ రూరల్ సీఐ ఎన్. సురేష్ కుమార్, 6వ టౌన్ ఎస్సై కె. వెంకట్ రావ్, సిబ్బంది పాల్గొన్నారు.

# సుద్ధపల్లి ఆశ్రమ్ హై స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్

**అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులతో సహపంక్తి భోజనం చేసిన సి పి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్





నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య డిచ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సుద్ధపల్లి ఆశ్రమ్ హై స్కూల్ ను క్షుణ్ణంగా తనిఖీ చేసి స్థానిక స్థితిగతులను పరిశీలించారు. విద్యార్థులతో భేటీ అయి వారి సాధక బాధలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు భోజనం వడ్డించి వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం కంప్యూటర్ రూమ్, లైబ్రరీ రూమ్, మెడికల్ రూమ్, కిచెన్ సెక్షన్ లో గల వసతులను తనిఖీ నిర్వహించారు. వాటిని విద్యార్థులు ఏ విధంగా వినియోగించుకు ంటున్నారో స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని, ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలని ఉన్నత స్థాయిలో ఉన్న వారిని స్ఫూర్తిదాయకముగా తీసుకొని వారి అంకితభావంతో కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు విద్యార్థి దశ నుంచి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని తథానుగుణంగా విద్యార్థులు ఏకాగ్రతతో పట్టుదలతో చదివి తమ లక్ష్యాలను సాధించవచ్చు అని హితువు పలికారు. విద్యార్థులు దురాలవాట్లకు దూరంగా ఉండాలని తెలియజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఈ దిగువ నినాదం విద్యార్థులకు తెలిపారు. నో స్మోకింగ్, నో డ్రింకింగ్, నో డ్రగ్స్, అల్ ట్రు అవుట్ మై లైఫ్. ఈ కార్యక్రమంలో డిచ్ పల్లి సిఐ మల్లేష్, డిచ్ పల్లి ఎస్సై ఎం.డి. షరీఫ్, ఆశ్రమ్ హై స్కూల్ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఆది దంపతులైన శివ పార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని లింగమూర్తి శివాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. ఎడపల్లి మండలం ఠాణాకలాన్ గ్రామశివారులో గల ప్రాచీన లింగమూర్తి శివాలయంలో గ్రామానికి చెందిన బొబ్బిలి గంగాధర్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈసందర్భంగా వేద పండితుడు మిత్లేష్ మహారాజ్, బొబ్బిలి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ... స్లాకింగ్ గో హాలిడేస్ ట్రావెల్ కంపెనీ సహకారంతో శివ పార్వతుల యొక్క విగ్ర హాలను పంచలోహాలతో తయారు చేయించి వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య కల్యాణోత్సవం జరపడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కళ్యాణోత్సవాన్ని పురస్కరించుకొని ఉ దయం నుండి ఆలయంలో ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించామన్నారు. ఇలాంటి అవకాశం రావడం పూర్వజన్మ సుకృతమని అన్నారు.అనంతరం ఆలయానికి వచ్చిన భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు,గ్రామ పెద్దలు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



చికిత్స పొందుతూ వ్యక్తి మరణించిన సంఘటన వెలుగు చూసింది. మాక్లూర్ ఎస్సై రాజశేఖర్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి చిక్లి గ్రామానికి చెందిన ర్యాపని చిన్న గంగారాం వయస్సు 48 సంవత్సరాలు చికిలి సొసైటీ గోదాం దగ్గర యుండగా అదేగ్రామానికి చెందిన కారం నవీన్, పాతకంక్షాలతో ట్రాక్టర్ తో డీకొట్టి గాయం పర్చగా ఈ విషయం తెలుసుకొన్న కుటుంబసభ్యులు హుటాహుటిన చికిత్స నిమిత్తం నిజామాబాద్ జనరల్ ఆసుపత్రికి తరలించారు చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడని మృతిని కుమారుడు ర్యాపరి శ్రీకాంత్, మాక్లూర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా, మొదటగా హత్యయత్నం, తదుపరి హత్య కేసుగా నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నామని మాక్లూర్ ఎస్ ఐ రాజాశేఖర్ తెలిపారు.

# రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి

- అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్
- బానోతు కొండ మాజీ జెడ్పిటిసి

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ జయంతి వేడుకలు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బోనకల్ మండలం మాజీ జడ్పిటిసి బానోతు కొండ మాట్లాడుతూ... అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడినప్పుడే అంబేద్కర్ ఆశయాలకు నెరవేరుతాయని కొండ పేర్కొన్నారు. అంబేద్కర్ పేద కుటుంబంలో పుట్టి పట్టుదలతో స్వయంకృషితో ఉన్నత విద్యను అభ్యసించి దేశం మెచ్చిన మేధావిగా పేరు గడించి రాజ్యాంగం నిర్మించి బలహీన వర్గాలకు రిజర్వేషన్ ద్వారా ఉద్యోగాలు మరియు సంక్షేమ ఫలాలు అందే విధంగా కృషి చేశారని, ఆయన నిర్మించిన రాజ్యాంగం ద్వారానే ఇప్పుడు ఎంతోమంది పేదలు ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాలు సాధించి జీవనం కొనసాగిస్తున్నారని కొండ తెలిపారు. ముందుగా అంబేద్కర్ విగ్రహం వద్ద యువకులతో కలిసి కొండ డప్పు వహించి ఉత్తేజాన్ని పరిచారు. ఈ కార్యక్రమంలో గుగులోతు నాగేశ్వరరావు, భూక్యా బీపీ నాయక్, తాటికొండ వెంకటరత్నం, తేలూరి రమేష్, మంద నాగరాజు, అంతోటి ఆదినారాయణ, అంతోటి ముత్తుస్వామి, పవన్, అంతోటి రమేష్, మంద అశోక్, బోడ కృష్ణ, గోపి తదితరులు పాల్గొన్నారు.

# డఫోడిల్స్ (సి.బి.ఎస్.ఈ) పాఠశాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**భావితరాలకు స్ఫూర్తి అంబేద్కర్ - డఫోడిల్స్ (సి.బి.ఎస్.ఈ) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి




అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ చేసిన కృషిని మరువలేనిదని దీర్ఘదృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి, దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని డఫోడిల్స్ (సి.బి.ఎస్.ఈ) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ కొనియాడారు.సోమవారం నర్సంపేట పట్టణానికి చెందిన డఫోడిల్స్ సి.బి.యస్.ఈ పాఠశాలలో కరస్పాండెంట్ చింతల నరెందర్ ఆధ్వర్యంలో"భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని ఘనంగా నిర్వహించి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఈ సందర్బంగా కరస్పాండెంట్ చింతల నరెందర్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన తరతరాలకు గుర్తుండిపోయే సేవలను దేశానికి అందించారని ప్రశంసించారు.అంబేద్కర్ అంటరానివారుగా పరిగణించబడే పేద కుటుంబంలో పుట్టినా ఎదురుచూపులు కాచుకుంటూ ఎదిగి వచ్చారన్నారు. సాంఘిక పరమైన ఆర్థికపరమైన అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారు. ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విదేశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి జాతి గర్వించే స్థాయికి ఎదిగారని దళిత జాతి తలెత్తుకుని గౌరవంగా నిలిచేలా చేసిన డాక్టర్ అంబేద్కర్ ప్రాత:స్మరణీయుడని ఆయన చూపిన బాటలో, చేసిన బాసతో నిరంతరంగా ముందుకు సాగాలని విద్యార్థులు అంబేద్కర్ ఆశయాలను పాఠశాల దశ నుంచే అర్థం చేసుకొని ఆ దిశగా నడవాలని సూచిం చారు.ఈ కార్యక్రమం లో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ , ప్రధానోపాద్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి, శశికల,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఘన నివాళులర్పించిన నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



రాజ్యాంగ రూపశిల్పి,భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. బోనకల్ చౌరస్తాలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి కుల సంఘాల నాయకులు,వివిధ పార్టీల ప్రతినిధులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు.

**సీపీఎం ఆధ్వర్యంలో :** రావినూతల గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం, కెవిపిఎస్ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ కు మధిర డివిజన్ గుడిపల్లి గోపాలరావు,జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు,మండల కార్యదర్శి కిలారి సురేష్ లు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.

**బీజేపీ ఆధ్వర్యంలో:** రావినూతల గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద బీజేపీ మండల అధ్యక్షురాలు తాళ్లూరి మౌనిక సురేష్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర నాయకులు గల్లా సత్యనారాయణ, మధిర అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ ఏలూరు నాగేశ్వరరావు లు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు,

**బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో:** మండల కేంద్రంలో పంచాయతీ కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహానికి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు ఆధ్వర్యంలో మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొని పూలమాలలు వేసి ఆయనకు ఘన నివాళి అర్పించారు,

**ఎమ్మార్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో:** మండల పరిధిలోని జానకిపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగ రూపశిల్పి బాబాసాహెబ్ అంబేద్కర్ యొక్క జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అంటరానివారుగా పరిగణించబడే పేద కుటుంబంలో పుట్టినా ఎదురుచూపులు కాచుకుంటూ ఎదిగి వచ్చారన్నారు. సాంఘిక పరమైన ఆర్థికపరమైన అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారు.ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విదేశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి జాతి గర్వించే స్థాయికి ఎదిగారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల ముఖ్య నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999




జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
15-04-2025


# పర్యావరణ విధ్వంసంలో తెలంగాణ సర్కార్ బిజీబిజీ

(మొదటి పేజీ తరువాయి)..

'స్వతంత్రం వచ్చిన 70 ఏళ్ల తరువాత కూడా గ్రామాల్లో కేవలం 16 శాతం ఇళ్లకు కుళాయి నీళ్లు అందుతున్నాయి%ఽ% దీని వల్ల ఎవరు ఎక్కువగా ఇబ్బంది పడ్డారు? ఎస్సిలు, ఎస్టిలు, ఒబిసిలే' అని ఆయన పేర్కొన్నారు. 'గడచిన ఆరేడు సంవత్సరాల్లో మా ప్రభుత్వం 12 కోట్ల గ్రామీణ గృహాలకు కుళాయి నీటి కనెక్షన్లు ఇచ్చింది. 80 శాతం ఇళ్లు ఇప్పుడు కుళాయి నీళ్లు పొందుతున్నాయి. తక్కిన ఇళ్లకూ ఆ సౌకర్యం కల్పనకు మేము నిబద్ధమై ఉన్నాం' అని ప్రధాని మోడీ తెలిపారు. తన ప్రభుత్వం 11 కోట్ల మరుగుదొడ్లు నిర్మించిందని మోడీ వెల్లడించారు. గతంలో మరుగుదొడ్లు లేనందును ఎస్సిలు, ఎస్టిలు, ఒబిసిలు ఎన్నో ఇక్కట్లు ఎదుర్కొన్నారని ఆయన చెప్పారు. 'బాబాసాహెబ్ జీవించి ఉన్నప్పుడు ఆయనను కాంగ్రెస్ అవమానించింది, ఆయనను ఎన్నికల్లో రెండు మార్లు ఓడించింది. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనను గెంటివేయాలని చూసింది' అని మోడీ ఆరోపించారు. అంబేద్కర్ జీవితంతో సంబంధం ఉన్న ప్రదేశాలను తన ప్రభుత్వ 'పంచ్ తీర్థ్'గా అభివృద్ధి చేసిందని ఆయన తెలిపారు. హిస్సార్‌లో విమానానికి జెండా ఊపి ప్రారంభించి, శంకుస్థాపన చేసిన అనంతరం మోడీ కేంద్రంలో బిజెపి నాయకత్వంలోని ప్రభుత్వం నిరుపేదలకు సామాజిక న్యాయం, సంక్షేమం జరిగేలా చూస్తూనే అనుసంధానత పెంపుపై దృష్టి పెట్టిందని తెలియజేశారు. 'ఇది అంబేద్కర్ కల' అని మోడీ అన్నారు.



### వందలాది ముస్లిం వితంతువుల లేఖలే వక్ఫ్ సంస్కరణలకు నాంది

హిస్సార్ : వందలాది మంది ముస్లిం వితంతువుల నుంచి వచ్చిన లేఖలే కేంద్రం వక్ఫ్ ఆస్తుల యాజమాన్యాన్ని సంస్కరించే బాధ్యత చేపట్టడానికి దారి తీసినట్లు ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం వెల్లడించారు. వక్ఫ్ ఆస్తులను సక్రమంగా నిర్వహించినట్లయితే ముస్లిం యువకులు జీవనం సాగించేందుకు 'సైకిల్ టైర్లకు పంక్చర్లు సరిచేసే పనికి పూనుకుని ఉండేవారు కాదు' అని మోడీ అన్నారు. వక్ఫ్ (సవరణ) చట్టం 2025 అమలులోకి వచ్చిన తరువాత వారం లోపలే ప్రధాని మోడీ ఆ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రతిపాదిత చట్టానికి ఈ నెల 5న ఆమోద ముద్ర వేసిన తరువాత ప్రభుత్వం 8న చట్టాన్ని నోటిఫై చేసింది. పార్లమెంట్ చట్టాన్ని 4న ఆమోదించింది. హర్యానాలోని హిస్సార్‌లో ఒక ర్యాలీలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, వక్ఫ్ ఆస్తులను దశాబ్దాల తరబడి దుర్వినియోగం చేశారని. దాని వల్ల నిరుపేద ముస్లింల బదులు భూమి మాఫియా లబ్ధి పొందిందని ఆరోపించారు. 'వందలాది మంది ముస్లిం వితంతువులు కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాసిన తరువాతే ఆ అంశంపై చర్చించి, తుదకుచట్టాన్ని మార్చడమైంది' అని ప్రధాని మోడీ చెప్పారు. 'ఇప్పుడు నిరుపేదల దోపిడీ ఎట్టకేలకు ఆగబోతున్నది. ఆ డబ్బును మొదటి నుంచి నిజాయతీగా వినియోగించి ఉన్నట్లయితే నా యువ ముస్లింలు సైకిల్ పంక్చర్లు సరిచేస్తూ జీవనం సాగించవలసి వచ్చేది కాదు' అని ఆయన అన్నారు. వక్ఫ్ ఆస్తిగా చెప్పుకుంటున్న భూమిపై ఫిర్యాదులు ముస్లిమేతరుల నుంచే కాకుండా నిరుపేద ముస్లింల నుంచి కూడా వచ్చినట్లు ప్రధాని మోడీ వ్యాఖ్యల వల్ల తెలుస్తోంది. 'కొత్త వక్ఫ్ చట్టం ప్రకారం, ఏ ఆదివాసీ ఆధ్వర్యంలోని భూమినీ లేదా ఆస్తినీ వక్ఫ్ బోర్డు దుర్వినియోగం చేయజాలదు. నిరుపేద, పస్మంద ముస్లింలు ప్రయోజనం పొందుతారు' అని మోడీ చెప్పారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రధాని మోడీ హిస్సార్‌లో మహారాజా అగ్రసేన్ విమానాశ్రయానికి శంకుస్థాపన చేసి, అయోధ్యకు తొలి విమాన సర్వీసును ప్రారంభించిన తరువాత సభలో ఆ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ నాయకులను 'వోటు బ్యాంకు మోజు ఉన్న రాజకీయ నాయకులు'గా కూడా మోడీ విమర్శించారు. కాంగ్రెస్ ఒక ముస్లింను ఎన్నడూ తమ పార్టీ చీఫ్‌గా ఎందుకు నియమించలేదని మోడీ ప్రశ్నించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన ఎస్సై ప్రవీణ్ కుమార్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



మద్యం మత్తులో డ్రైవింగ్ చేస్తే ప్రమాదకరమని ప్రాణాలు కోల్పోతారని చిన్నగుడూరు సబ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం చిన్నగూడూరు శివారు మహబూబాబాద్ ప్రధాన రహదారిలో వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపరాదని మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తల్లిదండ్రులని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాహనదారులు నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సోమన్న, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వమే మద్దతు ధరతో కొనుగోలు చేస్తుంది.

ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



మండల పరిధిలోని జయ్యారం, ఉగ్గంపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం కొనుగోలు చేసి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని తెలిపారు,రైతును రాజు చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, రైతుల బాగు కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తుందని తెలిపారు, ఇక భారతదేశానికి ఆనాడు రైతులకు లక్ష రుణమాఫీ, నేడు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదే అని, దేశానికే అన్నం పెట్టే ధాన్యగారంగా తెలంగాణ మారుతుందని తెలిపారు, ఈ సన్న బియ్యం తో పేదవాడికి పట్టెడు అన్నం పెట్టాలని గొప్ప సంకల్పంతో రేషన్ కార్డు ఉన్న ప్రతి లబ్ధిదారునికి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపడుతున్న గొప్ప ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్నారు. ప్రతి దానం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులెవ్వరు దళారులను నమ్మి మోసపోవద్దు అని సూచించారు, రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు, వాతావరణంలో జరుగుతున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని అధికారులు త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు,కొనుగోలు కేంద్రాలు మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ అధ్యక్షులు గుని గంటి కమలాకర్, మండల అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ మండల నాయకులు మూల మురళీధర్ రెడ్డి,మండల కమిటీ నాయకులు బిక్యానాయక్, సుధాగాని నాగేష్, పట్ల రవి కిరణ్, వాసం సుధాకర్, భూక్య వెంకన్న, జహంగీర్ భాష, జాటోత్ రవి, డెంకల రామన్న, జయారం గ్రామ పార్టీ అధ్యక్షులు, వెల్ది మురళి, అప్పన బోయిన కృష్ణ, రమేష్, వడపల్లి రమేష్, లోడింగి శ్రీను, నరిగే సాగర్, లింగంపల్లి లింగయ్య గ్రామ రైతులు ఏపిఎం పాపయ్య, సీసీలు మల్లన్న , శ్రీరాములు చిన్నాల యాకాంబ్రం చిన్నగూడూరు మండల సోషల్ మీడియా ఇంచార్జ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందరివాడు..

(మొదటి పేజీ తరువాయి)..

విడిపోయేందుకు పూర్వపు రాష్ట్రం అనుమతి అవసరం లేదని చెప్పి ఆనాటి రాజ్యాంగ కమిటీ బాధ్యులు వద్దని వారించినా ఆర్టికల్-3ని రాజ్యాంగంలో చేర్చిన గొప్ప నాయకుడని ప్రశంసించారు.

బాబాసాహెబ్ బాటలోనే కేసీఆర్ : 'అంబేద్కర్ ప్రవచించిన బోధించు, సమీకరించు, పోరాడు' అనే సిద్ధాంత స్ఫూర్తితోనే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముందుకుసాగారని కేటీఆర్ పేర్కొన్నారు. 'పార్టీ పెట్టిన 2001లో సింహగర్జన సభా వేదిక నుంచే తెలంగాణ ఏర్పాటు ఆవశ్యకతను ప్రజలందరికీ వివరించి.. వారందరినీ ఒక్కతాటిపైకి తెచ్చి.. పోరాడి ప్రత్యేక రాష్ట్రాన్ని ముద్దాడారు' అని గుర్తుచేశారు. 'అధికారంలోకి వచ్చిన తర్వాత గొప్ప మనసుతో 100కు పైగా గురుకులాలు ఏర్పాటు చేసి ఒక్కో విద్యార్థిపై రూ. 1.20 లక్షలకు పైగా వెచ్చించి నాణ్యమైన విద్యనందించారు. అంబేద్కర్, జ్యోతిబాపూలే, వివేకానందుడి పేరిట ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకానికి శ్రీకారం చుట్టి ఏడువేల మంది నిరుపేద బిడ్డలను విదేశాలకు పంపించిన ఘనత ఆయనకే దక్కింది' అన్నారు. అలాగే చేతిలో వనరులు లేకున్నా పిండికొద్దీ రొట్టె అన్న తరహాలో నిరుపేద దళితుల బతుకుల్లో వెలుగులు నింపే లక్ష్యంతో దళితబంధుకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. రాకీయంగా కొంతమేర నష్టం జరుగుతుందని తెలిసినా వెనుకడుగు వేయకుండా ముందుకెళ్లిన ఖలేజా ఉన్న స్వాప్నికుడని అభివర్ణించారు. 'దళితులను ధనికులుగా మార్చాలని తెచ్చిన ఈ పథకం కింద తన నియోజకవర్గంలో విజయలక్ష్మి ఇండస్ట్రీస్ పేరిట రైస్‌మిల్, కల్వకుర్తి నియోజకవర్గంలో కడ్తాల్‌లో ఓ డెయిరీ ఫాం, కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో ఓ ముగ్గురు కలిసి బస్సు కొని అద్దెకు ఇచ్చారు. తొమ్మిది మంది కలిసి పెట్రోల్ పంప్ పెట్టుకున్నారు. కానీ కొందరు దుష్ప్రచారం చేసి రాజకీయ లబ్ధి పొందితే పొందవచ్చు. కానీ నేను మాత్రం గర్వపడుతున్నా.. అంబేద్కర్ జైభీమ్ నినాదాన్ని విధానంగా మార్చుకున్న కేసీఆర్‌కు ఆయన దళంలోని సైనికుడిగా సెల్యూట్ చేస్తున్నా' అని చెప్పారు.

# పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్‌ను రాజ్యాంగాన్ని కించపరిచిన బీజేపీ

పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను ఆయనపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ ప్రచారం ప్రారంభించింది.దానికి సంఘీభావంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ ప్రచార క్షేత్రస్థాయిలోకి పుస్తకంలో తీసుకెళ్తుంది. పెద్దబీరవల్లి, జానకిపురం, నారాయణ పురం, చిన్నబిరవల్లి గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు,పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ లు మాట్లాడుతు అంబేద్కర్‌ను అవమానిస్తూ, రాజ్యాంగాన్ని కించపరిచేలా బీజేపీ-ఆర్ఎస్ఎస్‌లు ఏవిధంగా వ్యవహరిస్తున్నాయో ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు. ఈ దేశ నిర్మాణానికి అపార సేవలు అందించిన మహనీయులను బిజెపి నాయకులు తక్కువ చేసి మాట్లాడడం పట్ల నాయకులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు,గత ఏడాది డిసెంబర్ 17న రాజ్యసభలో హెూంమంత్రి అమిత్ షా అంబేద్కర్ అంబేద్కర్ అని అనడం కొన్ని పార్టీలకు ఫ్యాషన్ అయిందని దానికి బదులు దేవుని స్మరిస్తే కనీసం పుణ్యమైన దప్పుతుందని తన మనసులోని ఉన్న ఈర్ష్యను బయటపెట్టారు, యావత్ దేశం మొత్తం ఈ విషయంపై ప్రధాని నరేంద్ర మోడీ స్పందిస్తారని వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తే మోడీ కనీసం దానిని ఖండించకపోగా అమిత్ షాక్ మద్దతిస్తూ అంబేద్కర్ను కించపరచడంలో భాగస్వామ్యలయ్యారు, ఆ ఉద్దేశంతోనే కార్యక్రమాన్ని మండలంలోని ప్రతి గ్రామంలో రాజ్యాంగాన్ని,అంబేద్కర్, ఏ విధంగా కించపరుస్తున్నారో తెలియజేసేందుకు యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు,అంబేద్కర్‌పై చేసిన అవమానకరమైన వ్యాఖ్యలకు గాను హెూం మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలనే డిమాండ్‌ను పునరుద్ఘాటిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ చేబ్రోలు వెంకటేశ్వర్లు,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చీర్రా ఆదిలక్ష్మీ, మాజీ సర్పంచ్ చిలక వేంకటేశ్వర్లు,ఎస్సీ సెల్ మండల నాయకులూ జెట్టం పుల్లయ్య,మండల సేవాదళ అధ్యక్షులు చింతేటి సురేష్,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేగల వేలాద్రి,గ్రామశాఖ అధ్యక్షులు ఆళ్ల మోహన్ రావు, కర్లకుంట జయరాజ్,గత్తం బాలరాజ్, సంద్ర వెంకటరావు, మరస్కట్ల సంజీవరావు,ఆళ్ల లాయర్ బాబు, బండి పవన్, సూర్యదేవర సుధాకర్,కరివేద సుధాకర్,చిలకా శివ,కర్లకుంట రవీంద్ర బాబు,గండమాల రామరావు,రెడ్డిబొయిన వీరబాబు, పున్నారావు, ఉసికల దాసు,ముత్తారపు ఏడుకొండల్,నరేంద్ర, గోగులా కృష్ణ,పంజీ జైపాల్, చింతల చెరువు వెంకటి ఆయా గ్రామ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.







134వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నిర్వహించిన ర్యాలీ

యాదాద్రి భువనగిరి జిల్లాలో 134 బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అధికార పార్టీ భువనగిరి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో భారీ ర్యాలీ పాల్గొన్న జిల్లా అధికారులు, మరోవైపు ప్రతిపక్ష పార్టీ అయినా బిఆర్ఎస్, మాజీ భువనగిరి బిఆర్ఎస్ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పోటాపోటీ ర్యాలీలు నిర్వహించడంపట్ల పట్టణ ప్రజల్లోఆసక్తి రేకెత్తించింది.

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



134వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా భువనగిరి పట్టణంలో బిఆర్ఎస్ నిర్వహించిన పోటాపోటీ ర్యాలీ

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



అంబేద్కర్ జయంతి సందర్భంగా బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఆలేరు, ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



అంబేద్కర్ జయంతి సందర్భంగా బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఆలేరు, ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు. టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066